

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 27 సెప్టెంబర్ 2025

పేజీలు 13


## సింహ వాహనంపై
# యోగ నరసింహునిగా మలయప్ప





తిరుమల, మేజర్‌న్యూస్: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన శుక్రవారం ఉదయం మలయప్పస్వామి సింహ వాహనంపై యోగనరసింహుడి అలంకారంలో దర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది.

### సింహ వాహనం – ధైర్యసిద్ధి....

శ్రీవారు మూడో రోజు ఉదయం దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కోసం సింహ వాహనాన్ని అధిరోహించారు. సింహం పరాక్రమానికి, ధైర్యానికి, తేజస్సుకు, ఆధిపత్యానికి, మహాధ్వనికి సంకేతం. ఉదయం నిద్ర లేవగానే దర్శించే వస్తువు ల్లో 'సింహదర్శనం' అతి ముఖ్యమయింది. సింహ రూప దర్శనంతో పైన పేర్కొన్న శక్తులన్నీ చైతన్యవంతమవుతాయి. సోమరితనం నశించి పట్టుదలతో ప్రవర్తించి

మిగతా 8లో



## ముత్యపుపందిరి వాహనంపై
# కాళీయ మర్ధనుడి అలంకరణలో మలయప్ప







8 లో

## జీఎస్టీ 2.0 ప్రయోజనాలపై
# నెలరోజులు ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జీఎస్టీ 2.0 తగ్గింపు ఫలాలు ప్రతి గడపగడపకు తెలియజేసేలా ప్రణాళికతో నెల రోజులు సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 19వరకు జీఎస్టీ సెలబ్రేషన్స్ జరపాలని, విస్తృత ప్రచార, అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోనీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జీఎస్టీ 2.0 (సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్) ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, డిఆర్ఓ నరసింహులు, ఎస్‌డిసి లీగల్ సెల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్మాండ్, జీఎస్టీ 2.0 జిల్లా నోడల్ అధికారి అడిషనల్ కమిషనర్ నాగేంద్ర, డిప్యూటీ కమిషనర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ కమిషనర్లతో కలిసి మున్సిపల్ కమిషనర్‌లు, ఆర్డీఓలు, తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, సచివాలయ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్‌నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ఈనెల 22 నుండి చాలా వస్తువులపై జీఎస్టీ పన్ను 12 శాతం నుంచి ఐదు శాతం వరకు తగ్గించిందని, 5 స్లాబ్ నుంచి 2 స్లాబ్‌కు తగ్గించిందని, ఈ తగ్గించిన ధరలు జిల్లా లోని ప్రతి గడపగడపకు చేరాలని తెలిపారు. అందుకు తగిన కార్యచరణ ప్రణాళికల అమలుపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ గణనీయ తగ్గింపు వలన ప్రజలందరికీ సేవింగ్స్ అవుతుందని తెలిపారు. ప్రజలు రోజువారి కొనే ఉత్పత్తుల పైన, ఖర్చుల లో ఎంత తగ్గింపు జరిగిందని దాని వలన వారు ఎంత లాభం పొందుతున్నారు అనే విషయాలపై ప్రయోజనాల గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు నెలరోజుల పాటు జిల్లా వ్యాప్తంగా గడపగడపకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. తగ్గిన రేట్ల ప్రకారం వస్తు సేవల ధరలు ఆరోగ్యం విద్యా సేవలు రంగం, కిరాణా సామాగ్రి, పాలు, చపాతి, రోటీ, పన్నీరు, పాలు, వెన్న, తదితర ఉత్పత్తులు తగినట్లుగా తెలిపారు. తగ్గిన ధరలు గ్రామ, మండల స్థాయిలో

మిగతా 2లో

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం
# పాలకమండలి సభ్యులు ఎంపికపై కసరత్తు

**ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలుపు కొరకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు పడిగాపులు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు ఎంపికపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకసరత్తు ప్రారంభించింది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సలహాలు, సూచనలు తీసుకొని దేవస్థానం బోర్డు మెంబర్లు ఎంపిక చేస్తున్నారు. ఎన్డీఏ కూటమి పొత్తులో భాగంగా శ్రీకాళహస్తి జనసేన పార్టీకి పాలకమండలి చైర్మన్ పదవి కేటాయించడం జరిగింది. సభ్యులు ఎంపికపై దృష్టి సారించారు. ఎన్డీఏ కూటమిలో ప్రస్తుతం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. ఎక్కడ చూసినా శ్రీకాళహస్తి పట్టణంలో చర్చలు కొనసాగుతున్నాయి. శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం దినదినాభివృద్ధి చెందుతూ ఈరోజు సంవత్సరానికి రూ.210 కోట్లు ఆదాయం వస్తున్నది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఒక ప్రణాళిక బద్ధంగా దేవస్థానం అభివృది కి కృషి చేస్తున్నారు. దేవస్థానం పాలకమండలి, ఆహ్వాన కమిటీ సభ్యులు ఆగమ శాస్త్రం తెలిసి ఉండాలి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం రాహు కేతు పూజలు, రుద్రాభిషేకం, శనేశ్వరస్వామి అభిషేకం, గురు దక్షిణామూర్తి అభిషేకం, మృత్యుంజయస్వామి అభిషేకం, కాలభైర ఆభిషేకం వివిధ అభిషేకాలు, పూజాధి కార్యక్రమాలు విస్తృతంగా ప్రచారం చేయాలి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ప్రపంచ దేశాలు వివిధ రాష్ట్రాలు నుండి శివయ్య భక్తులు ఉన్నారు. దేవస్థానం అభివృద్ధి నలుదిశల వ్యాప్తి చెందే విధంగా కృషి చేయాలి. డొనేషన్లు సేకరించాలి, భక్తులు సముదాయాలు, వారి అవసరాలు, మాస్టర్ ప్లాన్ అమలు వంటి అనేకమైన అభివృద్ధి

మిగతా 2లో

## రూ.58లక్షలతో వెల్కమ్ టు స్వర్ణ కుప్పం ఆర్చ్ ఏర్పాటు

**కుప్పం, మేజర్‌న్యూస్:** స్వర్ణకుప్పంలో భాగంగా కుప్పం పట్టణానికి నలువైపులా స్వాగత






ఆర్చులు ఏర్పాటు చేయనున్నట్లు కడపిడి వికాస్ మరమ్మత్ చెప్పారు. ముఖ్యమంత్రి కుప్పం నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శం చేయాలని పరితపిస్తున్నట్లు వికాస్ మరమ్మత్ తెలిపారు. అన్ని రంగాలలో కుప్పాన్ని ఆదర్శం చేయడమే లక్ష్యం అన్నారు. ఇందులో భాగంగా కుప్పం పట్టణానికి నలువైపులా స్వాగతం ఆర్చీలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మొదటి దశలో భాగంగా కుప్పం పట్టణానికి ముఖదరమైన ఏరియా హాస్పిటల్ వద్ద జాతీయ రహదారిపై 58 లక్షల రూపాయలతో స్వాగతం ఆర్చ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. దీనికి శుక్రవారం భూమి పూజ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు కూడా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ సెలవు రాజులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, కౌన్సిలర్లు సోమశేఖర్ , సురేష్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్,చిరు వ్యాపారస్తులు అధ్యక్షుడు మంజునాథ్, రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, యూనిట్ కోయూనిట్, ఇంచార్జ్ వేణ, లక్ష్మీపురం రవి, క్లస్టర్ ఇంచార్జ్ రోహిత్, కౌన్సిలర్ అభ్యర్థి లోకేష్, మహిళలు తిరుమగళ్, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## నల్ల గంగమ్మ మహాలక్ష్మిదేవిగా భక్తులకు దర్శనం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం దసరా మహోత్సవంలో భాగంగా బహుదూర్ పేట తెట్టు వద్ద వెలసిన నల్లగంగమ్మ తల్లి నాలుగవ రోజు శుక్రవారం మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు శుక్రవారం అమ్మవారు దర్శనం మిచ్చిన. అమ్మవారికి ప్రత్యేకాలంకరణలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. కార్యక్రమంలో నల్లగంగమ్మ దేవస్థానం చైర్మన్ కంటా రమేష్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## ప్రతి పల్లెలో మ్యాజిక్ డ్రైన్ ఏర్పాటు చేసుకోవాలి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్రతి పల్లెలో మ్యాజిక్ డ్రైన్ ఏర్పాటు చేసుకోవాలని గ్రామీణ



అభివృద్ధిశాఖ కమిషనర్ శివప్రసాద్ ప్రజలకు సూచించారు. శుక్రవారం సమీపంలోని వడ్డీ కాలువ ఆదిఆంధ్ర వాడు గ్రామంలో మ్యాజిక్ డ్రైన్ సంబంధించిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇంటి వద్ద నుండి వచ్చే మురుగు నీటినిమ్యాజిక్ డ్రైన్ ద్వారా శుభ్రపరిచే భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చు అన్నారు. ఈగ్రామాలలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుచుకుని దోమలను పూర్తిస్థాయిలో నిర్మూలించొచ్చు అన్నారు. ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ కాలనీలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ సహాయక సంచాలకులు రెడ్డప్ప ఏపీడిలు డాక్టర్ సుబ్రహ్మణ్యం సునీల్ కుమార్ ఎంపీడీవో శ్రీనివాసులు ఏపీఓ సుజాత స్థానిక మాజీ సర్పంచ్ ధనుంజయులు రాయల్తిరుపతి నెల్లూరు అన్నమయ్య కడప జిల్లాల క్షేత్ర సహాయకులు సాంకేతిక సహాయకులు జూనియర్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అలంకరణలో ఉమామహేశ్వరి దర్శనం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఇరుగుళం ఉమామహేశ్వరస్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతుంది. ఇందులో భాగంగా ఐదవ రోజు ఉమామహేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త, ఎంపీపీ ప్రతిమ సుశీల్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నవరాత్రి వేడుకలు జరుగుతుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉమామహేశ్వరికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయ ధర్మకర్త ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్‌రెడ్డి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు.కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారికి ప్రధాన హారతి అనంతరం భక్తులందరికీ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.



## పార్వతీదేవి అలంకరణలో ముత్యాలమ్మ అమ్మవారు



**రొంపిచెర్ల–మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల గ్రామంలో వెలసిన ముత్యాలమ్మ అమ్మవారు శుక్రవారం పార్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు శెట్టిపల్లి గుణశేఖర్ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, శాంతి, పుణ్యాహవచనం, ప్రత్యేక అలంకరణ, కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు ఎంపికపై కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమాలు చేసి వ్యక్తులుగా ఉండాలి. ఎన్డీఏ కూటమిలో చాలామంది దేవస్థానం చైర్మన్ పదవి, పాలకమండలి సభ్యులు చాలామంది ఆశలు పెట్టుకుని ఉన్నారు. కూటమి పొత్తులో భాగంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి జనసేన పార్టీకి కేటాయించారు, శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్‌గా ఉన్న కోట వినుత, చంద్రబాబు డ్రైవర్ రాయుడు మర్డర్ కేసులో జైలుకు పోవడం జరిగింది. జనసేన పార్టీ నుండి సస్పెండ్‌కు గురి కావడం జరిగింది. జనసేన పార్టీలో సెకండ్ కేడర్ నాయకులు కోసం అధిష్టానంపరిశీలన చేసింది. ఈక్రమంలో శ్రీకాళహస్తి ఎన్డీఏ కూటమిలో పాలకమండలి సభ్యులుగా ఎవ్వరు పేర్లు ఉన్నాయో, లేదోనని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలుపు కొరకు వేసి చూస్తున్నారు. ఏది ఏమైనా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్, సభ్యులు దేవస్థానం పూర్వాపరాలు, శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం, ఆగమ శాస్త్రం తెలిసిన వారు ఉండాలని నియోజకవర్గం ప్రజలు చర్చించుకుంటూ ఉన్నారు. ఇంకో వారం రోజులలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు ఎంపిక విశ్లేషకులు చెబుతున్నారు.

## జీఎస్టీ 2.0 ప్రయోజనాలపై నెలరోజులు ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి)



గల వినియోగదారులకు తెలిసేలా అన్ని ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకొని విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. తగ్గిన ధరలపై జిల్లాలోని నియోజకవర్గ, మండల గ్రామస్థాయి వరకు నోడల్ ఆఫీసర్ నియమించి వారి ద్వారా సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ జిల్లాస్థాయి ప్రచారాన్ని నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని రకాల అవగాహన కార్యక్రమాలను సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 19 తేదీ వరకు వస్తు సేవలకు సంబంధించిన ప్రభుత్వ విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ నోడల్ కమిటీలు పనిచేస్తాయని తెలిపారు. కావున వారి శాఖలకు సంబంధించి క్షేత్రస్థాయి వరకూ ఈ కార్యక్రమాన్ని తీసుకువెళ్ళి విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జీఎస్టి 2.0 వల్ల రాష్ట్రానికి 8 వేల కోట్ల రూ.లు నష్టం వాటిల్లుతున్నప్పటికీ ప్రజలకు ఆమేరకు లబ్ది చేకూరుతున్న నేపథ్యంలో ప్రభుత్వం దీనిని స్వాగతించడం జరిగిందదన్నారు .జీఎస్టి 2.0 ద్వారా ఏవిధంగా లబ్ది కలుగుతుందనే దానిపై ప్రజలకు విస్తృతంగా తెలియజేసి వారిలో పూర్తి అవగాహన కల్పించేందుకు నెలరోజుల పాటు ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమం పర్యవేక్షణ విజయవంతంగా నిర్వహణకు జీఎస్టి చాంపియన్స్ పేరిట జిల్లా స్థాయిలో జెసి నోడలు అధికారిగా జిల్లా జీఎస్టి చాంపియన్‌గా సంబంధిత శాఖల జిల్లా అధికారి వారి శాఖ జీఎస్టి చాంపియన్ గాను, అసెంబ్లీ నియోజవర్గ స్థాయిలో ప్రత్యేక అధికారి, మండల స్థాయిలో ఎంపిడిఏ,మున్సిపల్ కమీషనర్,గ్రామ వార్డు సచివాలయాల స్థాయిలో పంచాయితీ సెక్రటరీ, వార్డు అడ్మిన్ సెక్రటరీ జీఎస్టి చాంపియన్‌గా ఉంటారని తెలిపారు. నెల రోజుల ప్రచార కార్యక్రమాలలో భాగంగా నాలుగు వారాలలో వివిధ ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఫ్లాట్ ఫారం, ఇతర హోర్డింగ్‌లు, ఔట్ డోర్ ద్వారా ప్రచారం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జీఎస్టీ 2.0 జిల్లా నోడల్ అధికారి అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఏ మేరకు ఆదా అవుతుందో ప్రతి కుటుంబానికి తెలియజేసేలా జిల్లాలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నాలుగు వారాలలో ప్రతి వారం కూడా వివిధ రకాల అంశాలతో నెలరోజులపాటు గడపగడపకు ప్రచారాలు చేయడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## కన్స్యూమర్స్ స్టోర్స్ చైర్మన్ శివ ప్రసాద్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

ఎస్వీయూ క్యాంపస్ కన్జ్యూమర్స్ కోఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ చైర్మన్ కే.శివప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రక్రియకు ప్రభుత్వం ఎట్టకేలకు తెలదించి చైర్మన్‌తో పాటు సభ్యులుగా కే.నాగరాజు, టి.విజయసారధి నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.



## స్కందమాతగా జ్ఞాన ప్రసూనాంబిక

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆశ్రయుజ మాసం శుద్ధ పంచమిని పురస్కరించుకొని శుక్రవారం పలు ఆలయాల్లో అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో జ్ఞాన ప్రసాద్ అంబిక సన్నిధానం ఎదురుగా ఏర్పాటుచేసిన బొమ్మలకులు అమ్మవారు స్కందమాతగా అలంకృతులయ్యారు. పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో వెలసిన నల్లగంగ మాలయంలో అమ్మవారు స్కందమాతగా, మండలంలోని వేయడం దక్షిణ కాళికా దేవాలయంలో అమ్మవారు, ముత్యాలమ్మ గుడి వీధిలో ముత్యాలమ్మ, పొన్నాలమ్మ గుడిలో పొన్నాలమ్మ, భాస్కర్ పేటలో వెలసిన చాముండేశ్వరి ఆలయంలో అమ్మవార్లు మహాలక్ష్మి అలంకరణలో కనువిందు చేశారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో కనక దుర్గాదేవి శ్రీ లలితా దేవి గాను భక్తులకు అభయ ప్రదానం చేశారు.












## బిర్లా ఓపస్ పెయింట్స్ షాప్ ప్రారంభం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలో బిర్లా ఓపస్ పెయింట్స్ మొదటి బ్రాంచ్ కాగా రెండవ బ్రాంచ్ శుక్రవారం కుప్పం పట్టణం లోనీ కుప్పం బైపాస్ లింక్ రోడ్డు ఎంఆర్ డి సర్కిల్ లో ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీడీపీ కుప్పం నియోజకవర్గ మైనార్టీ విభాగ అధ్యక్షులు జాకీర్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారికి షాప్ యజమానులు పటేల్ బాబు, అఫ్జల్ పుష్పగుచ్చం అందజేసి ఘనస్వాగతం పలి కారు. జాకీర్ రిబ్బన్ కట్‌చేసి షాపును ప్రారంభించారు. స్థానికులు, నాయకులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి అవతారంలో నైనేరమ్మ

**కార్వేటి నగరం (మేజర్‌న్యూస్):** కార్వేటి నగరం మండలం డీ ఎం పురం పంచాయితీ పాత దేరా కండ్రిగ గ్రామం సమీపంలో వెలసిన నైనేరమ్మ దేవస్థానం నందు దేవీ నవరాత్రులు శుక్రవారం మహాలక్ష్మి దేవి అవతారంతో అమ్మవారు కొలువు తీరారు ఉభయ దారులు గుత్తి బొబ్బిలి ప్రమీల దంపతులు అమ్మవారికి పూజా ద్రవ్యాలు పట్టు వస్త్రాలు బహుకరించడ మైనది ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఆనందుడు కార్యనిర్వాహకుడు ప్రకాష్ డిఎం పురం వాస్తవ్యులు బొబ్బిలి రెడ్డి పరిసర గ్రామాల ప్రజలు హాజరై భక్తశ్రద్ధలతో అమ్మవారిని పూజించడమైనది ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ఎలుమలై, వెండా పాల్గొన్నారు.

## గ్రామీణ సమస్యలపై పంచాయతీరాజ్ సిఇకి వినతి



**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని పంచాయతీరాజ్ సమస్యలపై చీఫ్ ఇంజినీర్‌ను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తన నియో జకవర్గం గ్రామీణ ప్రాంతాల మేళవింపుగా ఉంటుం దని ఆయా ప్రాంతాల్లో తిష్ట వేసిన పలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎంఎల్ఏ విజ్ఞప్తికి ఇంజనీర్ ఇసన చీఫ్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## తొణుకుమాలలో స్వస్త్ నారీ సశస్త్ అభియాన్

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని తొణుకుమాల గ్రామంలో స్వస్త్ స్వశక్త్ అభియాన్ కార్యక్రమం నిర్వహిం చారు. శుక్రవారం స్వస్త్ నారీ స్వశక్త్ అభియాన్ కార్యక్ర మంలో భాగంగా చింతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ప్రమాదకర వ్యాధు లపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్యంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తుందని తెలిపారు. బాల్య వివాహాల కారణంగా వచ్చే అనర్ధాలను వివరించారు. బాల్య వివాహాలు, మత్తు పదార్థాల వినియోగంపై మహిళలు, చిన్నారులు తమ నివాసాల్లోని పురుషు లకు అవగాహన కల్పించాలని సూచించారు. క్యాన్సర్ వ్యాధి, బాల్య వివాహాలు, టిబి, మద్య పానం, తదితర అంశాలపై అవగాహన కల్పిండం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ త్రివిక్రమ్ తెలుగుదేశం బిసి సెల్ అధ్యక్షులు మేకల కుమార్, రాగి చంద్రయ్య, గోవిందు సురేష్, గంగిపాక వెంకటయ్య, వెంకటరమణయ్య, ఐసిడిఎస్ సూపర్ వైజర్ అంగన్‌వాడి కార్యకర్తలు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.



## వీధి వ్యాపారుల ఆర్థికాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా జీవనోపాధికారి ప్రమీల



**గూడూరు, మేజర్‌న్యూస్:** వీధి వ్యాపారుల ఆర్థిక అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జిల్లా జీవనో పాదుల అధికారి ప్రమీల తెలి పారు. శుక్రవారం గూడూరు పట్టణం మాయాబజార్‌లో ఉన్న ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వీధి వ్యాపారులకు పీఎం స్వానిధి 2.0 వర్షన్‌పై లోకకల్యాణ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ గూడూరు పట్టణంలోని వీధి వ్యాపారులకి ప్రభుత్వం రుణాలను విరివిగా మంజూరు చేస్తుందని అందుకు అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పీఎం స్వానిధి పథకాన్ని ప్రతి ఒక్క వీధి వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బ్యాంకర్లు వీధి వ్యాపారులకు డిజిటల్ ట్రాన్సాక్షన్స్, బ్యాంకు రుణాలు పొందేందుకు అవగాహన కల్పించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు, సునీత సేవా సంస్థ నిర్వాహకురాలు సారంగం సులక్ష్మి, మెప్మా సి ఓ లు విష్ణు, కృష్ణయ్య, వెంకయ్య, శ్రీను, టిఎల్ఎఫ్, ఆర్పిలు పి లక్ష్మీ, సుజాత, డీఈవో ఉష, ఎస్ ఎల్ ఎఫ్ ఆర్ పి లు, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన మండల నాయకులు

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు శాసన సభ్యులు నియోజక వర్గాన్ని ప్రపంచ పటంలో పెట్టిన చెన్నై సంతానసౌభాగ్య కేంద్రం ద్వారా 75000 మంది పిల్లలకు జన్మనిచ్చిన కారణజన్ముడు, డాక్టర్ వి.ఎం. థామస్ విజయవాడ హెూటల్ గ్రాంట్ జీ.ఆర్.టి నందు మర్యాద పూర్వకంగా కలిసిన తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్వేటినగరం సింగిల్ విండో అధ్యక్షుడు మాదిరాజు జనార్ధన్ రాజు, చవట గుంట పి.ఏ.సి.ఎస్. ఛైర్మెన్ బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి,కేశవ కుప్పం సీనియర్ నాయకులు కేశవులు, చిత్తూరు పార్లమెంట్ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ సందాని, మండల తెలుగు యువత అధ్యక్షులు తోటి మురళి మోహన్, ఎస్.ఆర్. పురం మండలం బూత్ కన్వీనర్ ఎం.గజేంద్రన్, శేషాద్రి, పాల్గొన్నారు.



## మద్యంమత్తులో బ్యారేజ్‌లోకి దిగిన యువకుడు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు గ్రామానికి చెందిన పసబాక ప్రసన్న అనే యువకుడు శుక్రవారం మద్యం మత్తులో స్వర్ణముఖి బ్యారేజ్ గేట్ల రోప్‌ను పట్టుకుని లోపలి దిగి భయభ్రాంతులకు గురిచేశాడు. ప్రసన్న అనే యువకుడు గతంలో పూర్తిగా మద్యం సేవించి బస్టాండు



సమీపంలోని 130 అడుగుల ఎత్తైన బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఎక్కి చివరి భాగాన నిద్రించడంతో అప్పట్లో పోలీసులకు చమటలు పట్టించాడు. తాజాగా 25 అడుగుల లోతులో వరద నీటితో ప్రమాద కరంగా ఉన్న స్వర్ణముఖి బ్యారేజ్ గేట్ల బెడ్డై పడుకుని నిద్రించడం అందరిని కలవర పరిచింది. కదలికతో ఉన్న యువకుడిని గమనించిన స్థానికులుపైకి రావాలని ఎంత బ్రతిమిలాడినా రాకపోవ డంతో కోట అగ్నిమాపకశాఖ అధికారులకు సమాచారం అందజేశా రు. వెంటనే స్పందించిన అగ్నిమాప శాఖ అధికారులు తన సిబ్బంది నాగరాజు ద్వారా ఎంతో చాకచక్యంగా యువకుడిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. బ్యారేజ్ నుంచి వరద నీటిని దిగువ ప్రాంతా నికి విడుదలచేయకపోవడంతో ప్రమాధం తప్పిందని స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఆ యుకుడిని స్థానిక పోలీసులకు అప్పగించారు.

## గొర్రెల మందపై దూసుకెళ్లిన టిప్పర్

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చింతవరం సమీపంలో గొర్రెల మందపై టిప్పర్ దూసుకెళ్లడంతో ఐదు గొర్రెలు మృతి చెందగా పది గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. శుక్రవారం మధ్యాహ్నం జరిగిన సంఘటనలో చింతరవం కొత్తపాళెం గ్రామానికి చెందిన యశోదమ్మకు చెందిన 5 గొర్రెలు మృతి చెందగా పది గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయని పోలీసులు తెలిపారు. రహదారి నిర్మాణ పనులకు గ్రావెల్ తోలుతున్న మేఘసంస్థ వాహ నంగా తెలిపారు. టిప్పర్ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. గొర్రెలు చనిపోవడంతో ఆదే జీవనాధార మైన యజమాని




లబోదిబోమంటున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన టిప్పర్ డ్రైవర్‌పై తగిన చర్యలు తీసుకొని, న్యాయం జరిగే వరకు లారీలను కదలనివ్వమని గ్రామస్తులు నిరసన తెలిపారు. అక్కడకు చేరుకున్న పోలీసులు గొర్రెల యజమానికి సంస్థ ప్రతినిధులతో మాట్లాడి నష్ట పరిహారం అందించే విధంగా మాట్లాడి ప్రధాన రహదారిపై రాకపోకలను పునరుద్ధరించారు.

## మహిళల ఆరోగ్యం శక్తివంతమైన కుటుంబానికి పునాది

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగర మండలం కత్తెలపల్లి



ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని ఆర్‌కెవిబి. పేట గ్రామపంచాయతీ లో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు డాక్టర్ హేమాశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరాలలో గ్రామ ప్రజలకు రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్‌తో పాటు తల్లీ-బిడ్డ ఆరోగ్య పరీక్షలు, వయోవృద్ధుల ఆరోగ్య పరీక్షలు, కిషోర బాలికల ఆరోగ్య పరీక్షలు, క్షయవ్యాధి స్క్రీనింగ్, సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్, ఆయుష్ సేవలు, టీకాలు, మానసిక వైద్య సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్ తెలుగుదేశం మాజీ మండల కార్యదర్శి హేమంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి, దేవకి లోకనాథ్ రెడ్డి, సింగిల్ సభ్యులు చెంగల్ రాయుడు, దాము, ఆరోగ్య కార్యకర్తలు, మునేశ్వరి, ఏ.ఎల్.హెచ్.పి జీవిత, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి చిరునామా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

### యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి ఘనంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి జన్మదిన వేడుకలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వ హించారు. భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజే శారు. యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ మంచి మనసున్న నాయకుడు, పార్టీలకు అతీతంగా నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని చురగొన్ననాయకుడు, పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. నియోజ కవర్గ అభివృద్ధి కోసం కృషి చేశారని గుర్తుచేశారు. నెల్లూరు రూరల్ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని రూరల్ నియోజకవర్గం వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కనీవిని ఎరుగున రీతిలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. అభివృద్ధికి చిరునామా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని కొని ఆడారు. షిరిడి సాయిబాబా , అల్లా, జీసస్‌ఆశ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రమాశంకర్, ఈశ్వరయ్య, విశ్వనాథ్,ఈశ్వరరావు, వరుణ్‌రెడ్డి, పుష్పరాజు, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## జిఎస్టి 2.0 ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిఎస్టి 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, జిల్లా అధికారులతో, మున్సిపల్ కమిషనర్లతో, ఎమ్మార్వో, ఎంపీడీవోలతో, జీఎస్టీ అమలపై ప్రజల అవగాహన కార్యక్రమాలు ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తుసేవల పన్ను తగ్గింపు జిఎస్టి 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు నెల రోజుల పాటు ప్రత్యేక ప్రచార అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగానిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారుజిఎస్టి తగ్గింపు వల్ల ఏవిధంగా లబ్ది కలుగుతుందనే దానిపై ప్రజలకు విస్తృతంగా తెలియజేసి వారిలో పూర్తి అవగాహన కల్పించేందుకు నెలరోజుల కార్యక్రమాన్ని అనగా అక్టోబరు 19వ తేదీ వరకూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారుఈనెల 26 నుండి 29 వరకూ ఇంటింటికీ జిఎస్టి ఫలాలు పేరిట ప్రచార కార్యక్రమంలో భాగంగా సామాన్య ప్రజలకు గృహ, నిత్యావసర వస్తువులు,ఆ హారం, మందులు, విద్యా, స్టేషనరీ, బట్టలు, క్రీడా వస్తువులు, మహిళలు, పిల్లలు, రవాణా అంశాలకు సంబంధించి జిఎస్టి తగ్గింపు వల్ల కలిగే లబ్ధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. అదే విధంగా సెప్టెంబరు 30 నుండి అక్టోబరు 6 వరకూ వ్యవసాయం, ఇతర వృత్తుల వారికి అనగా వ్యవసాయ,ఉద్యాన వన, ఉపాధిహామీ కూలీలు, మత్స్యకారులు, ఆక్వా రైతులు,ట్రేడింగ్ ఎంస్ఎంఇలు, నేత, హస్త కళాకారులు, పేపరు, ఫ్యాకేజింగ్, సెలూన్లు, స్పా, యోగా కేంద్రాలు, జిమ్, టైక్స్ టైల్స్ రంగాల్లో పనిచేసే వారికి అవగాహన, ట్రాక్టర్ ర్యాలీలు, మేళాలు, ఎగ్జిబిషన్ల నిర్వహణ చేపట్టాల్సి ఉందని తెలిపారు. అదే విధంగా అక్టోబరు 7నుండి 13 వరకూ మానవ వనరుల అభివృద్ధి, డిజిటల్ సాంకేతికతకు సంబంధించి విద్య,జీవిత బీమా, ఆరోగ్య బీమా,ఎలక్ట్రానిక్స్,ఎంట్రప్రెన్యూర్ షిప్పు,ఇ-కామార్స్ అండ్ గిగ్ ఎకానమీకి సంబంధించిన అవగాహన కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు, జిల్లా స్థాయిలో మాన్యుఫ్యాక్చర్లు, డీలర్లచే ఎగ్జిబిషన్లు, ద్విచక్ర వాహనాల ర్యాలీలు, సెమినార్లు వంటి కార్యక్రమాలు చేయాల్సి ఉందన్నారు. అక్టోబరు 14న జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాల్లో వికాస్ విస్వాస్ -నమ్మకమైన అభివృద్ధికి సంబంధించి బిల్డింగ్, డెవలపర్స్, కనస్ట్రక్షన్ మెటీరియల్స్‌పై ఎగ్జిబిషన్లు,టూరిజం హాస్పిటాలిటీకి సంబంధించి టూరిస్ట్ ఏజెంట్లు,బడ్జెట్ హెూటళ్లచే సాండ్ ఆర్ట్,ఫ్లాస్ మాబ్స్ వంటివి నిర్వహించాలని చెప్పారు.15న ట్రాన్సుపోర్టు, లాజిస్టిక్స్ కు సంబంధించి చిన్న వాహనాల ర్యాలీ,16న స్పోర్ట్సు గూడ్స్,రెన్యువల్ ఎనర్జీ, ఆటోమొబైల్ మరియు మాన్యు ఫ్యాక్చరింగ్ రంగాల్లో కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన,బైక్ ర్యాలీలు వంటివి నిర్వహించాలని చెప్పారు.దీపావళి పర్వదినానికి ముందు రోజైన అక్టోబరు 19వ తేదీన నెలరోజుల కార్యక్రమం ముగింపు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సూపర్ జీఎస్టీ అమలు పై పోస్టర్లను విడుదల చేశారు, ఈ కార్యక్రమంలో వాణిజ్య పరిశ్రమల శాఖ జాయింట్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ పరదేశి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని యూపీఎస్సీ కాకా తోపు నందు స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేఖ ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ డాక్టర్లచే హెల్త్ చెకప్ నిర్వహించబడినది. ఇందులో స్త్రీల ఆరోగ్యం కుటుంబానికి పునాది అని అలాగే ప్రతి మహిళ పౌష్టికాహారంపై దృష్టి పెట్టి సమ తుల్య ఆహారాన్ని తీసుకొని అలాగే కుటుంబ సభ్యులం దరినీ ఆదరించడం వలన కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటారు. ప్రతి కుటుంబం ఈ విధముగా ఉండటం వలన శక్తివంతమైన సమాజముగా ఉంటే పదిమందికి మార్గదర్శకంగా ఉండే అవకాశం ఉండును కావున ప్రతి ఒక్కరూ వారి ఆరోగ్యం పై శ్రద్ధ వహించి పౌష్టికాహారాన్ని తీసుకొని అలాగే సీజనల్ లో దొరుకు ఆకుకూరలు అలాగే పండ్లు శారీరక శ్రమ ధ్యానం మొదలగు వాటిపై తల్లులు ఆచరిస్తూ అలాగే వారి పిల్లలకు మార్గదర్శకంగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వి రమణారెడ్డి ఏరియా ఆసుపత్రి సూపరెంట్ డాక్టర్ మమతారాణి, డాక్టర్ యుగంధర్,డాక్టర్ దేవరాజులు, హెచ్‌డిఎస్ చైర్మన్ ఏరియా ఆసుపత్రి నాగరాజు, కౌన్సిలర్లు కిరణ్,ఖాజా, సబ్ యూనిట్ అధికారి జయశంకర్, వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశాలు ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ రంగ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ఎన్ఎంఆర్, మజ్దూర్ వర్కర్ల జీతాల పెంపు

### - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రభుత్వ రంగ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ఎన్ ఎం ఆర్, మజ్దూర్ వర్కర్లకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి స్పందించి కనీస వేతనాలు పెంచుతూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 16న నిర్వహించిన కనీస వేతనాల పెంపుకు సంబంధించి కమిటీ సభ్యులు చేసిన సిఫారసులను పరిశీలించి, ధరల పేరుగల వ్యత్యాసాన్ని అనుసరించి వేతనాల పెంపు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కనీస వేతనాల పెంపు ఏప్రిల్ 2025 నుండి వర్తిస్తుందన్నారు. గ్రామీణ, మున్సిపాలిటీ, కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న స్కిల్డ్, సెమీ స్కిల్డ్, అన్ స్కిల్డ్ కేటగిరీ కింద విభజించి వేతనాలను నిర్ణయించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అన్ స్కిల్డ్ వర్కర్లకు రూ.565, సెమీ స్కిల్డ్ కు రూ.593, స్కిల్డ్ కు రూ.624 లుగా మున్సిపాలిటీ పరిధిలో అన్ స్కిల్డ్ వర్కర్లకు రూ.652, సెమీ స్కిల్డ్ కు రూ.685, స్కిల్డ్ కు రూ.719 లుగా, కార్పొరేషన్ పరిధిలో అన్ స్కిల్డ్ వర్కర్లకు రూ.712, సెమీ స్కిల్డ్ కు రూ.748, స్కిల్డ్ కు రూ.786 లుగా వేతనాలు నిర్ణయించడం జరిగిందన్నారు.

## శ్రీమహాలక్ష్మి అలంకరణలో గంగమ్మ దర్శనం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో అమ్మవారు శ్రీమహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం, హెూమం, కుంకుమార్చన చేపట్టారు. అనంతరం శ్రీమహాలక్ష్మి అలంకరణలో అమ్మవారిని కొలువు తీర్చి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే కొత్తవీధిలోని శ్రీకన్యకాపరమేశ్వర అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని మూలవిరాట్ మహాలక్ష్మీదేవి అలంకరణలో ఉత్సవమూర్తి శ్రీధనలక్ష్మీ ఆలంకరణలో కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే మంగళం రోడ్డులోని శ్రీబొంతాలమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు శ్రీలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.



## వేడుకగా ఆరిమాని గంగమ్మ నవరాత్రి ఉత్సవాలు

### - పాల్గొన్న ఎంపీ దగ్గుమల్ల, జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం ఆరిమాకుల పల్లెలో వెలసిన శ్రీ ఆరిమానీగంగమ్మ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు సి ఆర్ రాజన్ అమ్మవారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆరిమానీ గంగమ్మను దర్శించుకున్నారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అలాగే చిత్తూరు జిల్లా ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు సి ఆర్ రాజన్ ను ప్రత్యేకంగా సన్మానించి సత్కరించారు అనంతరం అమ్మవారి ప్రసాదాలను అందించారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమనాయుడు, టిడిపి జిల్లా నాయకులు గంధమనేని రాజశేఖర్ నాయుడు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయ చంద్రనాయుడు, వాసు నాయుడు ఐ టీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు గంధమనేని నరేష్ ,మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్‌నాయుడు బాలాజీ నాయుడు పైనేని ముర ళి, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు కిషన్‌చంద్, మంగుంట టిడిపి యువ నాయకుడు జీవన్‌రెడ్డి, గొల్లపల్లి సుబ్రహ్మణ్యంనాయుడు దేవరాజులు నాయుడు, ఉత్సవ కమిటీ సభ్యులు జలంధర్‌నాయుడు హిమాచలపతిరెడ్డి సిద్దయ్య శెట్టి,వెంకటరమణ ఆలయ అర్చకులు వెంకటాచలపతి రాజేంద్రప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సింహ వాహన సేవలో ఆధ్యాత్మిక పుస్తకాల ఆవిష్కరణ



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజైన శుక్రవారం ఉదయం జరిగిన సింహ వాహన సేవలో నా లుగు ఆధ్యాత్మిక పుస్తకాలను టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ ఆవిష్కరించారు.

**ది క్వింటెస్సెన్స్ ఆఫ్ రిగ్ వేద ఆన్ ఇంట్రడక్షన్ - వాసుదేవరావు**

వేదాలను వేసభగవానులు ఋగ్వేద యజుర్వేద సామవేద అధర్వణ వేదాలని నాలుగు వేదాలుగా విభజిం చారు. ఈ వేద వాంగ్మయంను గురుకు లాల్లో బోధిస్తూ వచ్చారు. తర్వాత కాలంలో ఈ వేద వాంగ్మయం గ్రంథస్తం చేశారు. ఋగ్వే దం మానవాళి యొక్క ప్రాచీనమైన ఆధ్యాత్మిక గ్రంథం. జీవాత్మ పరమాత్మల మధ్య ఉన్న బంధాన్ని తెలియజేస్తుంది. సనాతన భారతీయ సంస్కృతి పురోగతిలో ఋగ్వేదం ఒక ప్రధానమైన మైలురా యిగా నిలిచింది. ఋగ్వేదంలోని ప్రధాన విషయాలను పరిశీలించి ఎంపిక చేసి ఆంగ్లంలో వాటికి విశేషమైన వ్యాఖ్యానాన్ని అందించారు.

**శ్రీహరి భక్త విజయం - డాక్టర్ నర్సం నరసింహ చార్య**

కలియుగంలో భగవంతుని చేరుకునే ఏకైక సాధనం భక్తి. భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్ముడు భక్తితో పత్రం, పుష్పం, ఫలం, తోయం ఏది ఇచ్చినా స్వీకరిస్తాను అన్నారు. భక్తి లేకుండా సమర్పించిన బంగారమైన పరమాత్ముడు స్వీకరించడు. కలి యుగంలో హరినామ స్మరణకు మించిన తరుణోపాయం లేనే లేదు. భగవంతు ని చరిత్రను తెలుసుకోవడం, అర్థం చేసుకుని మననం చేసుకోవడం, వారి ఆదర్శాలను అందుకోవడం ద్వారా మానవ జీవనం సఫలం అవుతుంది.శ్రీహరి భక్త విజ యం అనే గ్రంథంలో ప్రహ్లాదుడు, అంబరీష్యుడు, కుబేరుడు, ధ్రువు డు, నారదుడు మున్నగు భాగవ తోత్తముల కథలతో పాటు వెంక టాచలం మహత్యంలోని కథలను కూడా సులభమైన తెలుగులో అందించారు.

**ఆనంద నిలయం - డాక్టర్ ఎస్ఎస్**

వెంకటాద్రికి సమానమైన క్షేత్రంకానీ, శ్రీ వేంకటే శ్వర స్వామికి సమానమైన దైవం కానీ ఇంతకుముందు లేదు. ఇకపై ఉండబోదు అని వివిధ పురాణాలు తెలియజేస్తున్నాయి. శ్రీ వేంకటేశ్వర స్వామి వారు వెంకటాద్రిని చేరిన విధానం, వరాహ క్షేత్రంపై నివాసం ఏర్పరచుకొని ఆనంద నిలయ దివ్య విమానాన్ని వైకుంఠం నుండి తెప్పించుకోవడం, పద్మావతి శ్రీనివాసుల కళ్యాణంతో పాటు స్వామి పుష్కరిణి మహత్యం, తిరుమల క్షేత్రంలోని దివ్య తీర్థాలు, తొండమా నుని ఇతివృత్తం మొదలైన అనేక విషయాలను కన్నడ భాషలో ఈ గ్రంథం రాశారు. ఈ కార్యక్రమంలో ప్రచురణల విభాగం ప్రత్యేకాధికారి డా. ఆకెళ్ల విభీషణ శర్మ, ఉపసంపాదకులు డా. నరసింహాచార్య, రచయితలు పాల్గొన్నారు.

# సింహ వాహనంపై విహరించిన యోగనరసింహుడు

- ముత్యపు పందిరిపై మురిపించిన కల్యాణ వెంకన్న
- భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్న నాదస్వరం
- కమనీయంగా సాగిన స్నపన తిరుమంజనం





**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తుమ్మల గుంటలో జరుగుతున్న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా సాగుతున్నాయి. సింహ వాహనంపై యోగ నరసింహుడి అలంకారంలో భక్తులను కటాక్షించేందుకు వచ్చిన స్వామికి ముందు వృషభాలు నడుస్తుండగా, భక్తజన బృందాల భజనలు, కోలాటాలు, వేద ఘోష్టితో స్వామిని వేద పాఠశాల పిల్లలు కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ సింహ వాహన సేవ కోలాహలంగా సాగింది. ఉదయం యోగ నరసింహునిగా దర్శనమిచ్చిన స్వామి వారు రాత్రి ముత్యపు పందిరిలో కొలువై భక్తులను మురిపించారు.

**ముత్యపు పందిరిలో మురిపించిన కల్యాణ వెంకన్న**

బ్రహ్మోత్సవాల్లో మూడవ రోజైన శుక్రవారం రాత్రి ముత్యపు పందిరి వాహనంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరుడు కొలువై భక్తులను మురిపించారు. ముత్యాల పందిరిలో ఆశీనులైన స్వామి, అమ్మవార్లను తమ చల్లదీవెనలను భక్తులకు అందించారు. ముత్యపు పందిరిలో కొలువుదీరి పురవీధుల్లో విహరిస్తున్న శ్రీ కల్యాణ వేంకటేశ్వరుని దర్శనార్థం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

**కమనీయం..స్నపన తిరుమంజనం**

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు నిర్వహించే తిరుమంజనం కమనీయంగా సాగింది. ప్రతి రోజు మధ్యాహ్నం 12 గంటలకు ఉత్సవ మూర్తులకు ఆలయంలోని కల్యాణ మండపంలో నిర్వహించే తిరుమంజన సేవలో పాల్గొన్న భక్తులు భక్తితత్వంతో మైమరిచారు. పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చందనం, కొబ్బరి నీళ్లు, పన్నీరు వంటి సుగంధ భరితమైన ద్రవ్యాలతో స్వామి, అమ్మవార్లను అభిషేకించడాన్ని కళ్లారా వీక్షించిన భక్తులు తమ జన్మధన్యమైందన్న భావనతో సంతృప్తిగా వెనుదిరిగారు.



**సారె సమర్పణ**

బ్రహ్మోత్సవాలలో మూడవ రోజైన శుక్రవారం ఉదయం తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు, ముండ్లపూడి, పాడిపేట, బ్రాహ్మణపట్టు పంచాయతీల నుంచి భక్తులు సారె సమర్పణ చేయగా రాత్రి జరిగిన ముత్యపు పందిరి వాహనంకు ఎర్రావారిపాళెం మండలం ఉస్తికాయలపెంట, కోటకాడపల్లి, యల్లమంద, బోడేవాండ్ల పల్లి, వీఆర్ అగ్రహారం, నెరబైలు, చింతగుంట, కూరపర్తివారిపల్లి, చెరుకువారిపల్లి పంచాయతీల నుంచి భక్తులు సారె సమర్పించారు. ఉత్సవాలలో సారె తీసుకువచ్చిన భక్తులు అందరికీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు సాదరంగా స్వాగతం పలికి స్వామి దర్శనం చేయించారు.



# హింస లేని కుటుంబాలే లక్ష్యం కావాలి - మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని కల్పించాలి

## - డిఆర్డీఏ పీడీ శ్రీదేవి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** హింస లేని కుటుంబాలే లక్ష్యంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సిబ్బంది కృషి చేయాలని చిత్తూర్ డిఆర్డిఏ పిడి శ్రీదేవి పిలుపునిచ్చారు. శుక్రవారం చిత్తూర్ డిఆర్డిఏ సమావేశ మందిరంలో క్షేత్రస్థాయిలోని డిఆర్డిఏ సిబ్బందికి, మండల జిల్లా సమాఖ్య ప్రతినిధులకు జెండర్ కార్యక్రమాలపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మహిళల అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని, అయితే సంఘాల్లో ఉన్న మహిళలకు ఆర్థిక వనరులు అందుకుంటున్న కుటుంబంలో హింస కారణంగా ఈ వనరులను సక్రమంగా సద్వినియోగం కాకపోవడంతో ఆశించిన స్థాయిలో పేదరిక నిర్మూలనా లక్ష్యం నెరవేయడం లేదన్నారు. దీన్ని అధికమించాలంటే ప్రధానంగా కుటుంబాల్లో హింసను అరికట్టాల్సి ఉందన్నారు. పేదరికం పెంచే సామాజిక సమస్యలన్నిటిని గుర్తించి వాటిని పరిష్కరించడానికి సిబ్బంది సామాజిక అజెండాను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బలమైన కుటుంబ వ్యవస్థ లేక పోతే ప్రభుత్వం అందించే పలు పథకాలను సక్రమంగా వినియోగించుకోక పోవడం మంచి నిర్ణయాలు తీసుకోకపోవడం జరుగుతుందన్నారు. దీన్ని అధికమించాలంటే మహిళల్లో నిర్ణయాత్మక శక్తిని పెంచడంతోపాటు వారి భాగస్వామ్యాన్ని పెంచి వివక్ష కు వ్యతిరేకంగా వారిని చైతన్యవంతులు చేయాల్సిందన్నారు. అప్పుడే నిజమైనా అభివృద్ధిని సాధించవచ్చునని చెప్పారు. ప్రధానంగా జిల్లా మండల సమాఖ్యలతో పాటు పాటు క్షేత్రస్థాయి సిబ్బంది కుటుంబ సమస్యలను పరిష్కరించి వారి ఆలోచన శక్తిని నైపుణ్యాలను పెంపొందించి వారి ఆర్థిక స్వావలంబనకు చొరవ చూపాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి వారు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు సహాయ సహకారాలు అందించాలన్నారు అప్పుడే సమాజం అని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. మహిళా చట్టాలు వారి హక్కుల గురించి గ్రామస్థాయిలో చర్చ జరగాలన్నారు. ద్వారా గ్రామీణ ప్రాంతంలోని మహిళల్లో కొంతవరకు చైతన్యం వచ్చి ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకొని జీవనోపాదులు పెంచుకుంటారని తెలిపారు. సంఘాల స్థాయిలో ఉన్న సామాజిక సమస్యలను , సంఘాల కుటుంబాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అలాగే ఆరోగ్య విషయాలపై కూడా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య శాఖ అధికారి వాణి మహిళ ఆరోగ్య సంరక్షణ అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య డిడి మహమ్మద్ ఆజాద్, డిపిఎం మంజుల, ఏపీఎంలు మధు, సుబ్బారెడ్డి,హేమ, పలువురు సీసీలు జిల్లా మండల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.




# భారతీయ సంస్కృతిని సంరక్షించాలి: విసి

**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ప్రతి విద్యార్థి సరస్వతి దేవి అనుగ్రహంతో చక్కటి విద్యాబుద్ధులు జ్ఞానాన్ని సంపాదించి జ్ఞాన పరంపరకు మూలమైన సంస్కృత్వాన్ని భారతీయ సంస్కృతిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని సెంట్రల్ లైబ్రరీలో శుక్రవారం సరస్వతీ పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ కడియం వెంకట నారాయణరావు హాజరై సరస్వతి దేవికి పూజ కార్యక్రమాలు చేపట్టారు. విసి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంపై సరస్వతి దేవి కటాక్షం విశ్వవిద్యాలయం పైన ఉండాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి విశ్వవిద్యాలయం చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ లైబ్రరీ లైబ్రేరియన్ డా.ఎన్ వసంత్, డీన్లు ప్రొ.సత్యనారాయణాచార్య, ప్రొ.విష్ణుభట్టాచార్యులు, ప్రొ.కృష్ణేశ్వర ఝూ, ప్రొ.పి.వెంకట్రావు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# యువతరంగ్ కు మంత్రికి ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** యువతరంగ్– 2025 సాంస్కృతిక మహోత్సవానికి హాజరుకావాలని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డికి శాప్ చైర్మన్ రవి నాయుడు ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. అక్టోబర్ 16 నుంచి 18 వరకు రెండు రోజులు పాటు ఎస్వియూ వేదికగా జరుగునున్న యువతరంగ్ సాంస్కృతిక మహోత్సవానికి రావాలని మంత్రిని కోరారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాప్ చైర్మన్ రవి నాయుడు, ఎస్వియు కల్చరల్ అఫైర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్ ఆహ్వాన పత్రికను అందజేసి విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి విద్యాసంస్థలలో క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, తప్పకుండా కార్యక్రమానికి హాజరవుతానని తెలియజేశారు.

# ఘనంగా చేనేత హస్తకళమేళా ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** సంస్కృతి కల్చరల్ ఆర్ట్ సొసైటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ నగర్ లోని 11వ లైనలో ఎలైట్ సోషల్, కల్చరల్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన చేనేత, హస్తకళమేళాను ఘనంగా ప్రారంభించినట్లు సెక్రటరీ మహేష్ పైడి తెలిపారు. 15 రోజులు పాటు జరిగే చేనేత హస్తకళ మేళా ప్రదర్శనలో వివిధ రాష్ట్రాల నుంచి 35 మంది కళాకారుల ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇందులో జైపూర్ బెడ్ షీట్స్, సహరంగాపూర్ ఉత్తరప్రదేశ్ కు చెందిన చెక్కతో తయారుచేసిన గృహాలంకరణ వస్తువులు, కలంకారి చీరలు, మీరట్ నుండి వచ్చిన చెప్పులు, మన రాష్ట్రానికి చెందిన కొండపల్లి బొమ్మలు, కడపకి చెందిన చేనేత టవల్స్, కాటన్ షర్ట్స్ ఖాదీ టాప్, షోలాపూర్ చెప్పులు, హైదరాబాద్ కి చెందిన హ్యాండ్లూలాక్ ప్రింటెడ్ చీరలు, డ్రెస్ మెటీరియల్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రదర్శనకు నగర ప్రజలందరూ విచ్చేసి హస్తకళ ప్రదర్శన చేనేత వస్త్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హస్తకళ సిబ్బంది పాల్గొన్నారు.



## అన్నపూర్ణాదేవి అవతారంలో రాజరాజేశ్వరి దేవి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయం, పుష్కర్ణి వద్ద వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, రాజ బంధువుల వీధిలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, డైట్ వద్ద వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయం, బౌండ్ వీధిలో వెలసిన శ్రీ హను హనుమంతు లక్ష్మణ సీతా కోదండ రామస్వామి, ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయ దాతలుగా ధనంజయవర్మ వారి కుటుంబ సభ్యులు, సురేష్ రాజు, ప్రసాద్ వర్మ, గిరిజారాణి మురుగేష్ ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భవనం పైనుంచి పడి కార్మికుడు మృతి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని నరిశింగాపురం సమీపంలోని కెఎంఎం కళాశాలలో బిల్డింగ్ లో వర్క్ చేస్తూ బిల్డింగ్ పై నుంచి కింద పడి కార్మికుడు మృతి చెందిన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రగిరి మండలం ముగిలిపట్టుకు చెంది రాజేంద్ర (47) కూలి పనులు చేసుకుంటూ జీవించేవాడు. శుక్రవారం తమ కూలి పనిలో భాగంగా శుక్రవారం తమ కూలి పనుల్ల భాగంగా మృతుడు శ్రీనివాస మంగాపురం, నర్సింగాపురం సమీపంలో ఉన్న కెఎంఎం కళాశాలకు వెళ్లారు. బిల్డింగ్ పైన వర్క్ చేస్తూ ప్రమాదవశాత్తు కూలి కింద పడ్డారు. ఈ ఘటనలో రాజేంద్ర అక్కడికక్కడే మృతి చెందారు. కూలీ మృతి చెందినప్పటికీ కూడా కళాశాల యాజమాన్యం పట్టించుకోలేదు. దీంతో మృతిని బంధువులు చంద్రగిరి పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు ఆశించిన బాధితుల వద్ద ఫిర్యాదు తీసుకున్న పోలీసులు సంఘటనకు వెళ్లి కూలి పనులు చేస్తున్న రాజేంద్ర పడిపోయిన విధానాన్ని అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు పూర్తి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ధనలక్ష్మి రూపంలో మహాలక్ష్మి



**నగరి, మేజర్‌న్యూస్:** నింద్ర మండలం కూనమరాజుపాళెంలో కొలువైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం ధనలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చింది. అమ్మవారు చతుర్భుజాలు కలిగి రెండు చేతులలో పద్మాలు ధరించి అభయ వరద ముద్రలు కలిగి వుంటారు. మహాలక్ష్మి ఐశ్వర్య ప్రదాయిణి. ఆమెను పూజించడం వలన ధనధాన్య ఐశ్వర్యానికి లోటు వుండదని భక్తుల విశ్వాసం. ఆలయం అంతటా రూ.500 రూ.200, రూ.10ల నోట్లతో అలంకరించారు. ఆలయ అర్చకులు రూపేష్ క్రిష్ణ ఆచార్య నిత్య పూజలు ముగిసిన తరువాత భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఏర్పాట్లను గీతాశ్రమ పీఠాధిపతి శ్రీ పుండరీక వరదానందస్వామి పర్యవేక్షించారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద వైసీపీ నాయకులు నిరసన



**పలమనేరు, మేజర్‌న్యూస్:** నిన్నటి రోజున అసెంబ్లీలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ పలమనేరు మాజీ ఎమ్మెల్యే డా.ఎన్.వెంకటే గౌడ ఆదేశాల మేరకు పలమనేరు టౌన్ కన్వీనర్ హేమంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్లో ని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ,నిరసన తెలియజేసిన వైఎస్ఆర్పిపి నాయకులు, కార్యకర్తలు,కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ హేమంత్ కుమార్ రెడ్డి,చెంగారెడ్డి, ప్రహ్లాద, శ్యామ్ సుందర్ రాజ్, నాగరాజ్, కమల్, సోమ్ సుందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, ముజ్జు, తదితరులు పాల్గొన్నారు.

## హైవేలో కల్వర్టును ఢీకొన్న కారు

**- ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు-ముందు భాగం నుజ్జునుజ్జయిన కారు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** అతివేగాన్ని అదుపు చేయలేక పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారులో ఒకరు కల్వర్టును ఢీకొనడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన ఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. కారు ముందుభాగం నుజ్జు నుజ్జు అయింది. వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి నగరానికి చెందిన వాసు అనే వ్యక్తి సొంత పనుల మీద తిరుపతి నుంచి చిత్తూరుకు కారులో వెళుతున్నారు. కారు అతివేగంగా నడపడంతో, పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి చంద్రగిరి మండలం బోడిం బాయి సమీపంలో కారు వేగాన్ని అదుపు చేయలేక కల్వర్టును ఢీకొనింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న తిరుపతి నగరానికి చెందిన వాసు కు తీవ్ర గాయాలు అయ్యాయి. కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. విషయం తెలుసుకున్న చంద్రగిరి పోలీసులు సంఘటన స్థలం పరిస్థితి సమీక్షించారు. గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్ ద్వారా తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# బ్రహ్మోత్సవాల్లో భక్తులకు మెరుగైన వైద్య సేవలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు అవసరమైనవారికి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టామని టీటీడీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నర్మద తెలిపారు.తిరుమలలోని రామ్ భగీచా-2 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లో అశ్విని ఆసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ కుసుమ కుమారితో కలిసి శుక్రవారం ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి అంతరాయం లేకుండా వైద్యసేవలు అందించేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. 50 మంది డాక్టర్లు, 60 మంది పారా మెడికల్ సిబ్బంది భక్తులకు సేవలందిస్తున్నారని తెలిపారు. తిరుమలలో సాధారణ రోజుల్లో 10 అంబులెన్స్ లు అందుబాటులో ఉన్నాయని, బ్రహ్మోత్సవాలకు అదనంగా 4 అంబులెన్స్ లను భక్తులకు అత్యావసర వైద్యం అందించేందుకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.మాడ వీధుల్లోని 4 కార్నర్లలో ఒక్కో అంబులెన్స్ ను ఏర్పాటు చేశామని, వాహన సేవ వెనుక మరో అంబులెన్స్ ఉంటుందని తెలిపారు. గరుడసేవ రోజున మాడవీధుల్లోని కార్నర్లలో 20 మంది సీనియర్ డాక్టర్లు, 20 మంది పారా మెడికల్ సిబ్బంది భక్తులకు వైద్యం అందిస్తారని పేర్కొన్నారు. 2 బ్యాటరీ వాహనాల ద్వారా ఫస్ట్ ఎయిడ్ కిట్లు, మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈసారి బ్రహ్మోత్సవాల్లో సీనియర్ సిటిజన్ల షెడ్లు వద్ద 12 పడకల ఐసీయూ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.తిరుమలలో అందుబాటులో ఉన్న 12 డిస్పెన్సరీలతో పాటు బ్రహ్మోత్సవాల్లో భక్తులకు వైద్య సేవలు అందించేందుకు అదనంగా ముఖ్యమైన ప్రాంతాల్లో 10 డిస్పెన్సరీలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.



## పేకాట స్థావరాలపై పోలీసులు దాడి

**పెనుమూరు మేజర్‌న్యూస్:** అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా పెట్టిన పెనుమూరు ఎస్సై వెంకట నరసింహ మండలంలోని చిప్పారపల్లి పంచాయతీ పరిధిలోని పాల్యం యానాది కాలనీ సమీపంలో పేకాట స్థావరంపై దాడి చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై వెంకట నరసింహ తెలిపిన వివరాల అసాంఘిక కార్యక్రమాలపై రహస్య సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడులు చేయగా పేకాట ఆడుతున్న ఏడు మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని వారివద్ద ?20.300ల నగదును స్వాధీన పరుచుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట నరసింహ మాట్లాడుతూ సమాజంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారు ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## నూతన ఎస్పీని కలిసిన టీడీపీ నాయకులు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లా నూతన ఎస్పీ తుషార్ డూడిని ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం జిల్లా టీడీపీ అధ్యక్షులు సీఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, చూడ చైర్మన్ కటారి హేమలత, మొదలియార్ సాధికార కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, పెనుమూరు మార్కెట్ కమిటీ అధ్యక్షులు కృష్ణమనాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు రాజశేఖర్, సురేష్, త్రిమూర్తి, బాబునాయుడు జయచంద్రనాయుడు, సురేందర్ నాయుడు, బాలాజీనాయుడు, హేమాద్రి, కంద, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

## వ్యవసాయ కళాశాల డీన్‌గా డాక్టర్ ఎం రెడ్డిశేఖర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్‌గా డాక్టర్ ఎం.రెడ్డి శేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉత్తర్వులు జారీ చేయడంతో శుక్రవారం కళాశాల అసోసియేట్ డీన్‌గా బాధ్యతలు స్వీకరించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బోధన, పరిశోధన రంగంలో ఆయన 32 సంవత్సరాల విశేష అనుభవం గడించారు. డాక్టర్ రెడ్డి శేఖర్ ఆధ్వర్యంలో జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్ విభాగంలో 60 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, 16 పీహెచ్డీ విద్యార్థులు పట్టాలు పొందారు. దీనితోపాటు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో 125 పరిశోధన చేపట్టి భారత వ్యవసాయ పరిశోధన మండలి ఉత్తమ ఉపాధ్యాయుడిగా 2010లో ఎన్జీరంగా వర్సిటీ ఉత్తమ ఉపాధ్యాయుడిగా 2013లో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయుడిగా 2017లో అవార్డులో అందుకున్నారు. అంతటి అనుభవంతో రంగంలో కళాశాలను మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. బాధ్యతలు చేపట్టిన ఆయనకు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రాంగణ ఎంపికల్లో 74 మందికి ఉద్యోగాలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** భవాని నగర్ లోని గేట్ డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 74 మందికి ఉద్యోగాలు లభించినట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు తెలిపారు.బెంగళూరుకు చెందిన ప్రముఖ మల్టీనేషనల్ గ్లో లాజిక్స్ సంస్థ శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రాంగణ ఎంపికలకు సహకరించిన సంస్థకు, ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు అభినందనలు ఆయన తెలిపారు. అనంతరం ఉద్యోగాలు పొందిన వారికి ఆఫర్ లెటర్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం రమేష్, ప్లేస్మెంట్ అధికారి ఎం రామ్, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్టోబర్ 5న భక్త కనకదాసు విగ్రహావిష్కరణ



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద కురబ, కురవ, కులాల ఆరాధ్య దైవమైన భక్త కనకదాసు విగ్రహావిష్కరణ అక్టోబర్ 5వ తేదీన చేయనున్నట్లు కనకదాస విగ్రహ ఆవిష్కరణ కమిటీ నాయకులు మంగిరి రెడ్డప్ప, కె.వి.రమణలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బస్టాండ్ కూడలిలోని విగ్రహ,సభా ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అసోసియేషన్ నాయకులు మంగిరి రెడ్డప్ప, కె.వి.రమణలు మీడియాతో మాట్లాడుతూ అక్టోబర్ 5వ తేదీన భక్త కనకదాసు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ రావాల్సిందిగా ఆహ్వానించారు.అదేవిధంగా విగ్రహావిష్కరణ రోజున తిరుపతి బాలాజీ కాలనీ వద్దనున్న జ్యోతిరావు పూలే విగ్రహం నుండి ర్యాలీగా రావాలని పిలుపునిచ్చారు. ఇందులో ప్రధానంగా కురబ,కురవ, సంస్కృతి సంప్రదాయాలు ప్రకారంగా తలపై టెంకాయలు కొట్టే కార్యక్రమం ఉంటుంది. అదేవిధంగా సాంప్రదాయ నృత్యాలు, కోలాటాలు తదితర కార్యక్రమాలు చేస్తూ ర్యాలీ చేయనున్నట్లు తెలిపారు.భక్త కనకదాసు విగ్రహ దాత మంత్రి సవితమ్మ హాజరై, విగ్రహావిష్కరణ చేస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కనకదాస విగ్రహ ఆవిష్కరణ కమిటీ కో-కన్వీనర్లు మంగిరి రెడ్డప్ప,కెవి.రమణ,ఆవుల రవీంద్ర,రుయా మల్లి,పీవీ.శంకరయ్య,. కమిటీ సభ్యులు మద్దిగిరి నాగసుబ్బయ్య,కామిని రామాంజనేయులు,బిల్లే హరినాథ్, రాచపల్లి రమేష్,మహేష్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమార్కులను ఉపేక్షించేది లేదు



**కుప్పం, మేజర్‌న్యూస్:** తమ పార్టీ అవినీతి అక్రమాలను ఎదిరించడానికే ఆవిర్భవించిందని అలాంటి పార్టీలో అక్రమార్కులకు అవినీతి పరులకు చోటు లేదని కుప్పం జనసేన పార్టీ ఇంచార్జ్ నరేష్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గురువారం రోజు శాంతిపురం మండలానికి చెందిన ఓ వ్యక్తి ..తమ పార్టీకి చెందిన ఓ వ్యక్తి తమిళనాడులో గంజాయి తరలిస్తూ పట్టుబడినట్లు వార్తలు వస్తున్నాయని అన్నారు. అవినీతి అక్రమ రవాణాలు చేసే స్మగ్లర్లను ఉపేక్షించేది లేదని అలాంటివారు ఏ పార్టీలో ఉన్న తాము వ్యతిరేకిస్తామన్నారు.తమ పార్టీలో అలాంటి వారికి చోటు లేదని ఎంతటి వారైనా అలాంటి వారిని ఉపేక్షించేది లేదని నరేష్ చెప్పారు. ఉప ముఖ్యమంత్రి జనసేన అని పవన్ కళ్యాణ్ గారు తమకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని నీతికి నిజాయితీకి తార్కాణంగా నిలబడాలని అధినేత సూచించినట్లు నడుచుకుంటామన్నారు. జన సైనికులు ఎవరు తప్పుడు పనులు చేయరాదని అలాంటి వారికి పార్టీలో చోటు లేదని హెచ్చరించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటాము అన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు అంతర్జాతీయ బధిరుల దినోత్సవం

**- జిల్లా సహాయసంచాలకులు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా వయోవృద్ధుల సంక్షేమ శాఖ**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** నేడు అంతర్జాతీయ బధిరుల దినోత్సవాన్ని ఉదయం 10:00 గంటలకు జడ్పీ మీటింగ్ హాల్, చిత్తూరు లో ఘనంగా నిర్వహించనున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సహాయ సంచాలయకులు, బి. వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా లోని బదిరులు సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయ, బ్యాంకు తదితర శాఖలకు చెందిన ఉద్యోగులందరూ హాజరు కావాలని కోరారు. బధిర ప్రభుత్వ ఉద్యోగులకు ఓడి సౌకర్యం ఉందనే విషయాన్ని తమ అధికారులకు తెలియజేసి కార్యక్రమంలో పాల్గొనాలని ఏడి పేర్కొన్నారు.

## అమ్మరాజుపల్లెలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం సందర్భంగా అమ్మరాజుపల్లెలో శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరంలో 111 మందికి హిమోగ్లోబిన్ టెస్ట్, 123 మందికి షుగర్ పరీక్ష మరియు ఎన్సీడీ స్క్రీనింగ్ నిర్వహించగా మొత్తం 144 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి క్యాన్సర్ పై అవగాహన మరియు స్క్రీనింగ్‌చేయడం జరిగిందనిమండల వైద్యాధికారి మురళి తెలి పారు.మంచి ఆహారపు అలవాట్లు, ఆరోగ్యకరమైన ఆహారం గూర్చి ప్రజలకు వివరించి బి పి ,డెంగ్యూ, మలేరియా ఒరేయ్ సెల్లు నిర్వహించామన్నారు. అందరికీ ఆరోగ్య సలహాలు సీజనల్ వ్యాధులు, చర్మ వ్యాధులు పై విస్తృతంగా అవగాహన కల్పించినట్లు కూడా ఆయన జరిగింది, మాత్రలు, సిరప్స్, ఇతర మందులు ఇవ్వడం జరిగినది , ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్వైజర్, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## మహాలక్ష్మిదేవిగా శ్రీశ్రీ రాజరాజేశ్వరి దేవి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం డిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీశ్రీ రాజరాజేశ్వరీ దేవి ఐదవరోజు శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. కార్యనిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇదే రీతిలో జిటికండిగ గ్రామ సమీపంలో వెలసి ఉన్నశ్రీ మూలస్థానమ్మ దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐద వరోజు శ్రీ మహాలక్ష్మీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

## రౌతు సూరమాలలో పోషణ మాసం కార్యక్రమం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలో రౌతుసూర మాల సచివాలయంలో సిడిపిఓ శాంతిదుర్గా ఆదేశాల మేరకు సూపర్వైజర్ టి మారియమ్మ ఆధ్వర్యంలో రాష్ట్ర య పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. గర్భ వతులకు, బాలింతలకు పురుషులకు న్యూట్రిషన్ ఫుడ్ గురించి అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగే ఆహార పదార్థాలను ఎలా తయారు చేసుకోవాలో వివరించడం జరిగింది, అంగన్వాడి వర్కర్స్ ఫుడ్ స్టాల్ ప్రదర్శన చేశారు, 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం మండలంలో ప్రతి అంగ న్వాడి కేంద్రంలో ఈనెల 17 వతేదీ నుంచి అక్టోబర్ 16 వరకు అన్ని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో స్వస్తి నారి స్వశక్తి పరివార్ లో భాగంగా వైద్య అధికారులు మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్, రక్త పరీక్షలు, రక్తహీనత పై అవగాహన కల్పించారు, గర్భిణీ బాలింతలకు ఎలాంటి ఫుడ్ తీసుకోవాలన్న విషయం గురించి పూర్తి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో వైద్య బృందం, అంగన్వాడీ వర్కర్స్ ఆశా వర్కర్స్ పాల్గొనడం జరిగింది.

## 3 కె రన్ జయప్రదం చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎంజీఎం హాస్పటల్ ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 28 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు ఎంజీఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో రన్ శ్రీకాళహస్తి రన్ 3కె రన్‌ని నిర్వహిస్తారు. ఈ కర్యక్రమంలో పాల్గొని అందరికి ఆదర్శప్రాయులు కావలని కోరుకుంటున్నాం. ఈ రన్ శ్రీకాళహస్తి రన్ 3కె రన్ ఆదివారం ఉదయం 8 గంటలకు ఎంజీఎం హాస్పిటల్స్ ప్రాంగణం నుండి బయలుదేరి 2 టౌన్ పోలీస్ స్టేషన్ వరకు కొనసాగుతుంది. రన్ శ్రీకాళహస్తి రన్ 3 కె రన్‌లో పాల్గొని ప్రజల ఆరోగ్య విషయంలో అవగాహన కల్పించడంలో భాగస్వాములు కావాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ధర్మరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు పెరుగు తేనె హరిద్రవం చంద నం పసుపుతో కూడిన అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆల యం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఆల యం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సబీనా షారన్‌కు డాక్టరేట్ ప్రదానం



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పరిశో ధన విద్యార్థిని సబీనా షారన్.ఎస్ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామి నేషన్స్ ఆచార్య అనురాధ తెలిపారు. ఈమె ప్రొఫెసర్ బి.విజయలక్ష్మి, బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం మార్గదర్శకత్వంలో "ఎ స్టడీ ఆన్ వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ఆఫ్ ఉమెన్ టీచర్స్ ఇన్ ది డిగ్రీ కాలేజెస్ ఆఫ్ బెంగళూరు సిటీ ఇన్ కర్ణాటక" అనే అంశంపై పరి శోధన గ్రంథాన్ని సమర్పించారు. ఇందుకుగాను ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వెల్లడిం చారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు పరిశోధన విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## నందమూరి బాలకృష్ణని విమర్శిస్తే ఊరుకునేది లేదు: ఎం సుబ్బయ్య



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ శాసన సభ మండలి సమావేశంలో మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని సైకో అన్నందుకు నిన్నటి నుంచి వైసీపీ బ్యాచ్ మల్లీశ్వరి, రోజా, జూపూడి, పేర్నినాని, అంబటి రాంబాబు, కొడాలి నాని, అనిల్ కుమార్ యాదవ్ ఇష్టమొచ్చి నట్లు బాలయ్యను ఎట్లా పడితే అట్లా మాట్లాడుతున్నారు. బాలకృష్ణ అని విమర్శిస్తే ఊరు కునేది లేదని తెలుగుదేశం నేత ఏం సుబ్బయ్య ఒక ప్రకటనల తీవ్రంగా ఖండించారు. 2019 నుంచి 2024 వరకు నందమూరి ఆడపడుచు అయిన భువనేశ్వరిని నిండు సభలో మీరు తప్పుగా మాట్ల డలేదా ఆరోజు బాలయ్య మిమ్మల్ని ఏమన్నా మాట్లాడారా అదే కొడాలి నాని బాలకృష్ణని ఇష్టమొచ్చినట్లు తప్పుడు మాట్లు కొడాలి అనలేదా నీకు దమ్ము ధైర్యం ఉంటే నువ్వు మగాడివైతే చంద్రబాబును తిట్టలేదా, బాలయ్యకి మెంటల్ సర్టిఫికెట్ ఇచ్చింది నేనే అని చెప్పింది పేర్నినాని అన్నారు. ఈరోజు మాత్రం మీకు మాత్రం సైకో జగన్ని అన్నందుకే ఇంతమంది ఇన్ని రోషాలు పరిగెత్తుతున్నారే, ఆరోజు మా భువనేశ్వరమ్మ, చంద్రబాబు నాయుడు, లోకేష్‌ని నిండు శాసనసభలో అవమానపరిచి విమర్శిస్తే మీకు నోరు లేదా, మనసు లేదా, ఖబడ్దార్ బాలకృష్ణని ఇంకొకసారి తప్పుగా వైసీపీ బ్యాచ్ సంబోధిస్తే నందమూరి అభిమా నులం బాలకృష్ణ అభిమానులం ఊరుకునేదే లేదని హెచ్చరించారు.

## గ్రామ దేవత దేశమ్మకు పొంగళ్లు

**- ఉచిత మజ్జిగ పంపిణీ చేసిన కిషోర్ గౌడ్**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** పునబాక, టెంకాయతోపు, సవటకండ్రిగ మూడు ఊరుల గ్రామ దేవతగా చెరువు కట్ట పక్కనే వెలసి ఉన్న దేశమ్మ తల్లి పొంగళ్ళు కార్య క్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.దేశమ్మ తల్లి విగ్రహాన్ని పూలమాలలతో,విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అలంకరించారు.అనంతరం గ్రామస్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.అదే గ్రామానికి చెందిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అట్ల కిషోర్ గౌడ్ భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వేలూరు హరి నాయుడు, మధు రెడ్డి,తాళ్ల యుగంధర్ గౌడ్,పునబాక పోలయ్య, శేఖర్,అట్ల కృష్ణయ్య,కేశువులు, రమణ రెడ్డి, కుమార్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.





## గంగమ్మ సేవలో ప్రముఖులు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. దసరా మహోత్స వాలలో భాగంగా జరుగుతున్న ధనలక్ష్మి అలంకరణకు బోయకొండ మాజీ చైర్మన్ ఎస్కె వెంకటరమణారెడ్డి అదేవిధంగా జిల్లా పంచాయతీ అధికారిని ధనలక్ష్మిలు అమ్మవారిని దర్శించుకున్నారు. వారిని సాద రంగా ఆహ్వానం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. అనం తరం యాగశాలలో జరుగుతున్న హోమాది కార్యక్రమాలలో భాగస్వా ములు చేశారు. ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం సత్కరించారు.

## మహిళల కోసమే స్వస్థ్ నారీ సశక్ పరివార్ అభియాన్



**గుడిపాల, మేజర్‌న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సెప్టెం బర్ 17 నుండి గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు రాష్ట్రంలో నిర్వహిస్తున్న స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నేడు గుడిపాల మండల ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య శిబిరంలో బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా, జీజేయం ట్రస్ట్ వ్యవస్థాపకులు గురజాల చెన్నకేశవులు నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు సుబ్రమణ్యం నాయుడు, సర్పంచ్ రజనీ కాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వైద్యాధికారి డాక్టర్ సంధ్య మాట్లాడుతూ ఐబీపీ డయాబెటిక్ క్యాన్సర్ స్క్రీనింగ్ కంటి పరీక్షలు టీబీ పరీక్షలు ఈ కార్యక్రమం ద్వారా నిర్వహించారు. చిట్టి బాబు కొల్లా ప్రజలతో మాట్లాడుతూ ఈ ఆరోగ్య శిబిరాల్లో ప్రధానంగా బిపి, డయాబెటిస్, నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ తదితర రోగాలకు సంబంధించిన టెస్టులు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, జేజం ట్రస్ట్ చైర్మన్ చెన్నకేశవులు, అంగన్వాడీ టీచర్స్,రాణి, గౌరీ,నిర్మల, ఇందిరా,లక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు చెల్లా మాజీ జెడ్పీటిసి మురలి నాయుడు, సోమనాథ్ గౌడ్, చంద్రన్, చల్లా, మెడికల్ ఆఫీసర్స్, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్లతో సిఎస్ విజయానంద్ వీడియో సమావేశం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** సూపర్ GST సూపర్ సేవింగ్స్ పై నెల రోజుల సెలబ్రేషన్స్ కార్యక్రమం, సీజనల్ కండిషన్స్, పిఎం కుసుమ్, కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు, సోలార్,విండ్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసంబంధిత అంశాలపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా.. తిరుపతి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్ తో కలిసి పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన బలిజ కుటుంబ సభ్యులు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ప్రముఖ శక్తి పుణ్యక్షేత్రమైన శ్రీ బోయకొండ గంగమ్మ అమ్మవారికి పుంగనూరు మండల బలిజ కుటుంబ సభ్యులు శుక్రవారం పట్టు వస్త్రా లు సమర్పించారు. అమ్మవారి చల్లని చూపు రాష్ట్ర ప్రజలపై ఉండాలని రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అత ల్లిని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాయల్ పీపుల్స్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు సూదన్ రాయల్, రాఘవరాయల్, జనార్దన్ రాయల్ ,హేమంత్ రాయల్, కేశవమూర్తి, రమణ, గోపి రాయల్,విజయకుమార్, ఆనంద, పరమేశ్, సునీల్, గంగాధర తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారస్తులకు డిజిటల్ లావాదేవీలపై అవగాహన



**కుప్పం, మేజర్‌న్యూస్:** చిరు వ్యాపారస్తుల ఆర్థిక పరిస్థితులు మెరుగు పరచుటకు డిజిటల్ లావాదేవీలపై బ్యాంక్ సిబ్బంది ద్వారా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో అవగాహన సదస్సును నిర్వహించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం వారు వీధి చిరు వ్యాపారస్తుల వారికి లోక్ కళ్యాణ్ మెలస్ ద్వారా వారి ఆర్థిక పరిస్థి తులు మెరుగు పరచుటకు, డిజిటల్ లావాదేవీల వ్యవహారాలపై బ్యాం క్ సిబ్బంది ద్వారా అవగాహన సదస్సు కుప్పం మున్సిపల్ ఆఫీసులో నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, కమిషన ర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు జిమ్ దాము, జాకీర్ అహ్మ ద్, వేలు, టిడిపి నాయకులు సత్యేంద్ర శేఖర్, కన్నన్, చిరు వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు మంజునాథ్, జనసేన పార్టీ ఇఛార్జీ నరేష్ పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవిగా అలరించిన వైష్ణవి మాత



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్ల స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు మహాలక్ష్మిగా అలంకరించబడ్డారు. ఉదయాన్నే ఆలయంలో ప్రధాన చిత్రాలు శ్రావ ణి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరిగాయి. అమ్మవారికి పంచామృతాభిషేకం అలంకరణ గావించారు. బెంగళూరు రాజారెడ్డి నిర్మల, కలికిరి మాధవి, హైదరాబాదు మంజుల, చౌడేపల్లి లోకేష్ రాధమ్మలు ఉభయ దారులుగా వ్యవహరించారు. ఆలయ నిర్మాణ కర్త వినోద్ కుమార్ రెడ్డి వసతులు సమకూర్చారు.

## ఉన్నం ఆదిలక్ష్మమ్మ సంవత్సరికంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు సతీమణి ఉన్నం ఆది లక్ష్మమ్మ సంవత్సరికంలో వైయస్సార్ పార్టీ నేతలు, మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి సుబ్ర హ్మణ్యం, కోవి చంద్రయ్య నాయుడు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మొద్దుమూడి రవి, మున్నా రాయల్, జయశ్యామ్ రాయల్, శ్రీవారి సురేష్, పెరుమాళ్ చౌదరి, కుమార్, యశ్వంత్ రెడ్డి, జీవీకే రెడ్డి, వైయస్సార్ పార్టీ నాయకులు ఎం అల్లెయ్య, సెట్టూరు సర్పంచ్ రాపూర్ కృష్ణమూర్తి, కంచనపల్లి సర్పంచ్ శ్రీరాములు రెడ్డి, పి గిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింహ వాహనంపై

# యోగ నరసింహుగా మలయప్ప

(మొదటిపేజీ తరువాయి)



విజయస్ఫూర్తి సిద్ధిస్తుంది. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను, నా వాహనమైన సింహమూ సమాన ప్రయత్నంతో ఉంటామని ఈ సింహ వాహనోత్సవం ద్వారా శ్రీవారు నిరూపించారు. వాహన సేవలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, సివిఎస్వో మురళి కృష్ణ, సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ పాల్గొన్నారు.









## ముత్యపుపందిరి వాహనంపై కాళీయమర్ధనుడి అలంకరణలో మలయప్ప





**తిరుమల మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు శుక్రవారం రాత్రి మలయప్పస్వామివారు శ్రీదేవి, భూదేవితో కలిసి కాలియా మర్ధనుడి అలంకారంలో దర్శనమిచ్చారు. మాడవీధుల్లో వైభవంగా జరిగిన వాహనసేవలో వివిధ కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహనసేవలో దర్శించుకున్నారు.

**ముత్యపుపందిరి వాహనం....** శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు రాత్రి మలయప్పస్వామివారు ముత్యపుపందిరి వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు. జ్యోతిషశాస్త్రం చంద్రునికి ప్రతీకగా ముత్యాలను తెలియజేస్తుంది. శ్రీకృష్ణుడు ముక్కుపై, మెడలో ముత్యాల ఆభరణాలు ధరించినట్టు పురాణాల్లో ఉంది. ఆదిశేషుని పడగలను ముత్యాల గొడుగా పూనిన స్వామివారిని దర్శించినా, స్తోత్రం చేసినా సకల శుభాలు కలుగుతాయని పురాణ ప్రశస్తి. చల్లని ముత్యాలకింద నిలిచిన శ్రీనివాసుని దర్శనం తాపత్రయాలను పోగొట్టి, భక్తుల జీవితాలకు చల్లదనాన్ని సమకూర్చుతుంది. ఈ కార్యక్రమంలో ఈవో అనిల్ కుమార్ సింగల్, టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, టీటీడీ బోర్డ్ సభ్యులు పాల్గొన్నారు.







## శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక వైభవం





**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో జరుగుతున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సంప్రదాయ జానపద నృత్యాలు, కళారూపాలకు అద్భుత వేదికగా నిలిచాయి. శుక్రవారం ఉదయం సింహవాహనసేవలో వివిధ రాష్ట్రాల కళాకారులు ప్రదర్శించిన వైవిధ్యమైన కళా రూపాలు భక్తులను ఆకట్టుకున్నాయి. 9 రాష్ట్రాలకు చెందిన 20 బృందాలు, 557 మంది కళాకారులు పాల్గొని వాహనసేవ వైభవాన్ని మరింతగా పెంచారు. గుస్సడీనృత్యం (తెలంగాణ), తిప్పని (గుజరాత్), లవణి (మహారాష్ట్ర), భరతనాట్యం, నవదుర్గ, కూచిపూడి (ఆంధ్రప్రదేశ్), బిహునృత్యం (అస్సాం), సంపల్పురినృత్యం (ఒడిశా), గౌరాసుర్ (ఝార్ఖండ్), శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం (కర్ణాటక), ఢాక్ నృత్యం (పశ్చిమ బెంగాల్) మొదలైన కళా ప్రదర్శనలు భక్తులకు అపూర్వమైన అనుభూతిని కలిగించాయి.







## ముత్యపు పందిరి వాహన సేవలో సాంస్కృతిక వైభవం







**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమల వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం జరిగిన ముత్యపుపందిరి వాహన సేవ అశేష భక్తజన సందోహం మధ్య వైభవంగా జరిగింది. స్వామివారి వాహన సేవ ముందు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కళా బృందాలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దేశంలోని 10 రాష్ట్రాల నుండి వచ్చిన 482 మంది కళాకారులు తమ సంస్కృతిని ప్రతిబింబించారు. తెలంగాణ నుండి వచ్చిన బృందం లంబాడీ నృత్యంతో ఉల్లాసభరితమైన ప్రదర్శన ఇవ్వగా, ఒరిస్సా కళాకారులు శ్రీకృష్ణ లీలలు, రాసకేలీ వంటి శాస్త్రీయ రూపకాలతో ఆకట్టుకున్నారు. ఉత్తరాఖండ్ నుండి వచ్చిన చోళియా నృత్యం యుద్ధ వీరుల సంప్రదాయాన్ని ప్రతిబింబించగా, రాజస్థాన్, గుజరాత్ బృందాలు ప్రసిద్ధి చెందిన దాండియా, రాస్/గర్భ జానపద నృత్యాలతో రంగుల శోభను తీసుకొచ్చాయి. తిరుపతికి చెందిన మోక్షదాయకం ప్రత్యేక భక్తి మార్గాన్ని ప్రదర్శించింది. తమిళనాడు నుండి భరతనాట్యం, ఆంధ్ర ప్రదేశ్ నుండి కూచిపూడి, కేరళ నుండి మోహిణీ అట్టం తమ సున్నితమైన, భావయుక్తమైన ప్రదర్శనలతో అలరించారు. కర్ణాటక బృందాలు ముక్తినాథ రథం వంటి సాంప్రదాయ రూపకాలను ప్రదర్శించగా, మహారాష్ట్ర నుండి వచ్చిన డ్రమ్ముల విన్యాసం ప్రేక్షకులను ఉత్తేజ పరిచింది.









## ఎమ్మెల్యేకు సన్మానం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విప్ థామస్‌ను విజయవాడలో సుబ్రహ్మణ్య స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. కార్వేటినగరం మండలంలోని వివిధ అభివృద్ధి విషయాలను గురించి చర్చించడం మరియు ఇంకనూ అభివృద్ధికి నోచుకోవాల్సిన అన్ని కార్యక్రమాలను గురించి మాట్లాడడం జరిగింది. ప్రధానంగా శ్రీశ్రీశ్రీ సుబ్రమణ్య స్వామి దేవస్థానం అభివృద్ధికి అవసరమైనటువంటి వివిధ కార్యాచరణ గురించి ప్రస్తావించడం జరిగింది. అలాగే ఆర్ కె యస్ ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనమైన లక్ష్మీ మహల్ పునరుద్ధరణ కొరకు కావలసిన చర్యలు తీసుకుంటామని, కాపులకు సంబంధించిన భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయిస్తామని, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల కొరకు ఇండో అమెరికన్ జెనెటిక్ లేబరేటరీ నిర్మాణం కొరకు సత్వరమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్వేటి నగరంను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చారు. మన నియోజకవర్గ అన్ని సమస్యలను గురించి, అభివృద్ధి కార్యక్రమాల గురించి సానుకూలంగా స్పందించి వెంటనే సత్వర చర్యలు తీసుకునే విధంగా ప్రణాళికను తయారు చేయడం జరుగుతుంది.

## హాస్టల్ సమస్యలు శాశ్వత పరిష్కారం చూపాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కేటి రోడ్డు లోని కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి, జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు కళాశాలలో చదువుతూ మెస్ బిల్లులు రూ.3వేలు చెల్లించుకోవడం దారుణమన్నారు. మెస్ బిల్లుల భారాన్ని తగ్గించాలని, వాష్ రూమ్లు క్లీనింగ్ పై అధికారులు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. మెనూను కూడా పాటించకుండా విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రవీంద్ర, కళాశాల కమిటీ అధ్యక్ష, కార్యదర్శిలు రేవంత్ కుమార్, రంగ స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డి కలిసిన మండల పార్టీ అధ్యక్షులు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు చంగల్రాయ్ యాదవ్ మరియు రాజా నెల్లూరు శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని సన్మానించారు.

## నగరికి విచ్చేసిన గోవింద భక్తులకు అన్నదానం



**నగరి, మేజర్‌న్యూస్:** స్థానిక ఓంశక్తి ఆలయం వద్ద తమిళనాడు ఓచ్చేరి నుంచి విచ్చేసిన సుమారు 150 మంది గోవింద భక్తులకు పట్టణ పరిధిలోని పలువురు దాతలు శుక్రవారం అన్నదానం చేశారు. దీంతో ఓంశక్తి ఆలయ ఆవరణలతో పాటు రహదారి కూడా గోవింద భక్తులతో నిండింది. ఆలయంలో గోవింద భజనలు మిన్నంటాయి. భజన అనంతరం ఆలయంలోని గోవింద భక్తులతో పాటు, పాదచారులకు కూడా అన్నదానం చేయడం ప్రత్యేకంగా నిలిచింది. 18 యేళ్ల పాటుగా భారీ ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దాతలు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్న ఆలయ నిర్వాహకులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆరుముగం, పెరుమాళ్, సుబ్రమణ్యం, జయచంద్రారెడ్డి, గోపాల్‌రెడ్డి, రమేష్‌కుమార్, దయానిధి, చంద్రారెడ్డి, మునికృష్ణారెడ్డి, ఎల్లప్పరెడ్డి, వేలు, రామ్‌మోహన్, కృపానిధి, అశోక్, రామూర్తి, పొన్నురంగం, దేవా, మురళీమోహన్, కాశి, జగన్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మి దేవిగా బోయకొండ గంగమ్మ

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా శుక్రవారం అమ్మవారు ధనలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా నిర్వహించారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకం ధనలక్ష్మి అలంకరణ జరిగింది. అనంతరం యోగశాలలో ఉదయదారుల ఆధ్వర్యంలో వివిధ



రకాల హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. తిరుపతికి చెందిన వేణుగోపాల్ రెడ్డి సుగుణ, మదనపల్లి ధనలక్ష్మి శివప్రసాద్ డిపిఓ, బెంగళూరు బసవరాజ్ వేద కృష్ణప్ప శకుంతల , చౌడేపల్లి సుశీల అంజన్ కుమార్, పుంగనూరు లబురాం గీతా దేవి రామిరెడ్డి ప్రగతి, పులిచెర్ల మురళీమోహన్ రెడ్డి, కలికిరి శ్రీనివాసులు శ్రీలక్ష్మి, ములభాగలు హనుమప్ప విద్యావతి, బెంగళూరు బసవరాజ హేమాలు ఉభయదారుల వ్యవహరించారు. వారందరికీ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అమ్మవారి ప్రతిమ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

## అఖిల భారత్ ఎన్సిసి ట్రెక్కింగ్ యాత్ర ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఏపీ, తెలంగాణ ఎన్సీసీ ఆధ్వర్యంలో అఖిల భారత ఎన్సీసీ ట్రెక్కింగ్ యాత్ర ప్రారంభమైంది. ఈ మేరకు తిరుపతి గ్రూప్ కమాండర్ కల్నల్ సతీందర్ దాహియా ట్రెక్కింగ్ యాత్రను శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ శుక్రవారం నుంచి అక్టోబర్ 2వ తేదీవరకు 8 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఎన్సీసీ క్యాడెట్లు ఈ యాత్రలో పాల్గొంటారని తెలిపారు. ఇందులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, అండమాన్, పాండిచ్చేరి, కేరళ, లక్షద్వీప్, మహారాష్ట్ర, కర్ణాటక, గోవా నుంచి ఐదు డైరెక్టరేట్ల నుంచి మొత్తం 509 ఎన్సీసీ క్యాడెట్లు, 15 అసోసియేట్ అధికారులు ఈ ట్రెక్కింగ్ యాత్రలో పాల్గొంటున్నారు తెలిపారు. శేషాచలం బయోస్ఫియర్ రిజర్వ్ పరిసర ప్రాంతాలలో ఈ ట్రెక్ నిర్వహించబడుతుందని తెలియజేశారు. క్యాడెట్లు తిరుమల జూలాజికల్ పార్క్, తిరుపతి సైన్స్ సెంటర్, నాగర్వనం ఎకోలాజికల్ పార్కు సైతం సందర్శిస్తారని తెలిపారు. తిరుమలలో బ్రహ్మోత్సవం ఉత్సవాలలో భాగంగా జరిగే సాంస్కృతిక కార్యక్రమాలను క్యాడెట్లు వీక్షించనున్నారని చెప్పారు. ఈ యాత్ర ప్రారంభోత్సవంలో తిరుపతి 29ఏ బెటాలియన్ ఎన్సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ విక్రమ్ ప్రసన్న, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ కిషన్ దత్, 30(ఎ) బెటాలియన్ ఎన్సీసీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ హెచ్ లలిత్ బాబు, ఎన్సిసి గ్రూప్ తిరుపతి శిక్షణ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ అభిజీత్ దామ్లే, ఎన్సీసీ అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకొని ప్రజల కోరికను నెరవేర్చండి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో పార్టీలకతీతంగా ప్రజలం దరూ స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి వేణుగోపాల స్వామి ఆర్చి వరకు ర్యాలీ నిర్వహిస్తూ కార్వేటి నగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు బాదుడే బాదుడు కార్యక్రమంలో మండల ప్రజలను ఉద్దేశించి వారి అవసరాలకు అనుగుణంగా కార్వేటి నగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలుపుతామని హామీ హామీ ఇచ్చారని. అదేవిధంగా యువ గళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని కార్వేటినగరం, వెదురుకుప్పం మండలాలను దగ్గరలో ఉన్న తిరుపతి జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చి కార్యాచరణలో ముందుకు రాలేదని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపలేదన్న ఆవేదనతో ప్రజలు మాట్లాడుతూ మా భవిష్యత్తు తిరుపతి జిల్లాలోనే మంచిగా ఉంటుందని విద్యార్థులకు, రైతులకు, వైద్య సదుపాయాలకు అణువుగా తిరుపతి జిల్లా ఉందన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే థామస్ పుట్టిన మండలానికి న్యాయం జరిగేలా తిరుపతి జిల్లాలో కలిపే చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు తమ ఆభావాన్ని వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంపీపీ లతా బాలాజీ, సర్పంచ్ ధనంజయ వర్మ, మండల కో ఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు ప్రసాద్ వెంకటకృష్ణ గౌతమ్ రాజు సాయి కుమార్, మురళి, మోహన్ కుమారి అంబిక గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# కుప్పంలో ఘనంగా లోక్ కళ్యాణ మేళా

**కుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగుణంగా, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కుప్పం పురపాలక సంఘం ఆధ్వర్యంలో పురపాలక సంఘం, మెప్మా సంయుక్తంగా లోక్ కళ్యాణ మేళా కార్యక్రమంను పురపాలక సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.పురపాలక సంఘం అధ్యక్షులు సెల్వరాజు, కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు బ్యాంకుల మేనేజర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణ పరిధిలోని వీధి వ్యాపారులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రుణ సదుపాయాలు, వ్యాపార అభివృద్ధి అవకాశాల గురించి వివరంగా తెలియజేశారు. అనంతరం వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు, ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీధి వ్యాపారుల అభివృద్ధికి, ఆర్థిక అవసరాల నిమిత్తం తక్కువ వడ్డీ రుణాలు మంజూరు చేయాలని, బ్యాంకులు మరింత అండగా నిలవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మునిరాజులు, స్థానిక టిడిపి నాయకులు, నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు, పట్టణ కోర్ కమిటీ సభ్యులు, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు మంజునాథ్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి నరేష్, రెస్కో డైరెక్టర్ శివదేవర్, ఏఎంసి మాజీ చైర్మన్ సత్యేంద్రశేఖర్, వన్నికుల క్షత్రియ కుల సంఘం రాష్ట్ర డైరెక్టర్ వేణు, నియోజకవర్గ టిడిపి మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, డీకేపల్లి యూనిట్ కో ఇన్చార్జి వేలు తదితరులు పాల్గొన్నారు.



## గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలి



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ శిరీష తెలిపారు. శుక్రవారం రొంపిచెర్ల గ్రామపంచాయతీలోని ముత్యాలమ్మ గుడి అంగన్వాడీ కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషకాహార దినోత్సవం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవడం వలన ఆరోగ్యవంతమైన శిశువును జన్మనిస్తారని అన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు పట్టించాలని కోరారు. తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అని అన్నారు. తల్లిపాలు శిశువుకు పట్టించడం వలన శిశువులో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అలాగే తల్లిపాల ప్రాముఖ్యత గురించి, పౌష్టికాహారం గురించి, స్థూల కాయం గురించి వివరించారు. గర్భవతిగా ఉన్నప్పుడు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవడం వలన శిశువును జన్మనిచ్చిన తరువాత కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం పౌష్టికాహార స్టాల్స్ ను ఏర్పాటు చేసి వాటి ప్రాముఖ్యతను, తయారీ విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# చంద్రగిరిలో వైభవంగా జరుగుతున్న నవరాత్రి బ్రహ్మోత్సవాలు



మిట్టమీద గంగమ్మ...

- నందివాహనంపై ఊరేగిన మూలస్థాన ఎల్లమ్మ
- అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన మిట్టమీద గంగమ్మ
- కర్పూర నిరాజనాలు సమర్పించిన భక్తులు

చంద్రగిరి పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. పలువురు దేవతామూర్తులు వివిధ అలంకారాలలో వాహనాలపై కొలువుదిరి చంద్రగిరి పుర వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నారు.

**మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో....**

చంద్రగిరి గ్రామ దేవతగా భక్తుల కోర్కెలను కొంగు బంగారం చేస్తున్న మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారి ఆలయంలో మధ్యాహ్నం అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని వాహన మండపనికి తీసుకొని వచ్చారు. వాహన మండపంలో అమ్మవారికి పాలు పెరుగు తేనె నెయ్యి ఇతర సుగంధ పరిమళ ద్రవ్యాలతో పాటు పసుపు కుంకుమ గంధం లతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం అభిషేక



కార్యక్రమాన్ని వేదమంత్రాలతో చేపట్టారు. పరిశుద్ధ జలాలతో అమ్మవారికి అభిషేకం అనంతరం అమ్మవారిని పట్టు పీతంబరాలు ధరింపజేసి బంగారు ఆభరణాలు ధరించి విశేష అలంకరణ చేశారు. విశేషంగా అలంకరణ మూలస్థాన ఎల్లమ్మ అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకరణలో నంది వాహనంపై కొలువై భక్తులకు దర్శన భాగ్యం ఇచ్చారు. చంద్రగిరి పుర వీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులు కూటమి నాయకులు భక్తులు అధికారులు స్థానికులు పాల్గొన్నారు.

**మిట్టమీద గంగమ్మ...**

చంద్రగిరిలో ప్రసిద్ధిగాంచిన మిట్టమీద గంగమ్మ ఆలయంలో విశేషంగా నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. గంగమ్మ ఆలయంలో అమ్మవారికి ఉదయం నుంచి విశేషంగా పూజలు నిర్వహించారు మహిళా భక్తుల పెద్ద సంఖ్యలో గంగమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా సాయంత్రం అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు. చంద్రగిరి వీధిలో ఊరేగుతూ భక్తులకు అభయమించారు. కోలాటాలు చెక్కభజనలు మంగళ వాయిద్యాలు నడుమ అమ్మవారి ఊరేగింపు జరిగింది. చంద్రగిరి పట్టణంలోని కొత్తపేటలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో కూడా నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. అలాగే ఉగ్ర ప్రత్యంగిరా దేవి ఆలయంలో హోమాలు నిర్వహిస్తున్నారు. పుట్టాలమ్మ గుడి లోని సంతోష్ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేస్తున్నారు. హోమాలు నిర్వహిస్తున్నారు.

**- చంద్రగిరి మెజర్ న్యూస్**



## ధనలక్ష్మి దేవి అలంకారంలో చౌడేశ్వరి దేవి

**పుంగనూరు మేజర్ న్యూస్:** ధనలక్ష్మి దేవి రైతులు పండించే ధాన్యంలోనూ, మానవులు చేసే దానంలోనూ, ప్రజలు అనుసరించే ధర్మంలో నిండి ఉంటుందని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు. శ్రీ సప్తమాతృక సమేత శ్రీ చౌడేశ్వరి దేవికి శుక్రవారం శ్రీ ధనలక్ష్మి అలంకరణ నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు వేణుగోపాల్ రెడ్డి,ఉషశ్రీ దంపతుల ఆధ్వర్యంలో ఈ సందర్భంగా అష్టలక్ష్మి దేవతల ప్రసన్నం కోసం హోమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీ హోమాన్ని కూడా పూర్తి చేశారు. 108 తామర పుష్పాలతో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి దంపతులు హోమ దేవతలకు పూర్ణాహుతి నైవేద్యం సమర్పించారు. ప్రజలకు ధన సమృద్ధి కలగాలని సమాజమంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ యజ్ఞ యాగాలు నిర్వహించామని ట్రస్ట్ కార్యదర్శి శివకుమార్ రెడ్డి తెలిపారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల నుంచి వందలాదిగా వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. శుక్రవారం కావడంతో అమ్మవారిని దర్శించుకోవడానికి వందలాదిగా భక్తులుతరలివచ్చారు. ఈకార్యక్రమాలలో చౌడేశ్వరి దేవి ట్రస్ట్ సభ్యులు చదల్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సూపర్ జి.ఎస్.టి.2.0 తగ్గింపు ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**- కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తగ్గించిన సూపర్ జి.ఎస్.టి 2.0 వలన కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జి.ఎస్.టి. 2.0తో ప్రజలకు కలిగే ప్రయోజనాలపై నిర్వహించాల్సిన అవగాహన కార్యక్రమాలపై శుక్రవారం నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ కార్యదర్శులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జి.ఎస్.టి.ని గణనీయంగా తగ్గించిందని తెలిపారు. ముఖ్యంగా 12 నుండి 5 శాతం వరకు



తగ్గించడం జరిగిందని, కొన్నింటి పైన 28 నుండి 18 శాతం వరకు జి.ఎస్.టి. తగ్గించడం జరిగిందని తెలిపారు. తద్వారా ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ది చేకూరుతున్నాదనే విషయాలను తెలియజేయాలని తెలిపారు. ఏ ఏ వస్తువుల పైన ఏ మేరకు తగ్గాయనే విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నేటి నుండి అక్టోబర్ 19 వ తేదీ వరకు నాలుగు వారాల పాటు ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జి.ఎస్.టీ.2.0. తగ్గింపు పై ప్రతి గడపకు చేరేలా అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. సూపర్ జి.ఎస్.టి.2.0 వల్ల కలిగే ప్రయోజనాలపై వివిధ రకాల అంశాలతో ప్రజలకు చేరే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సూపర్ సిక్స్ అమలుతో సూపర్ గిఫ్ట్ ఇచ్చాం

- **సింగిల్ విండో చైర్మన్ పదవి ప్రమాణ స్వీకారోత్సవంలో కూరపాటి శంకర్ రెడ్డి**
- **అట్టహాసంగా సింగిల్ విండో చైర్మన్ గా మోహన్ పదవి ప్రమాణ స్వీకారోత్సవం**

**సత్యవేడు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో సూపర్ సిక్స్ అమలు చేయడం ద్వారా ప్రజలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చామని తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ టిడిపి కార్యక్రమాల సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక బేరిశెట్టి కల్యాణ మండపంలో టిడిపి మండలాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో సింగిల్ విండో చైర్మన్ గా మోహన్ మరో సభ్యుడు పదవి ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కూరపాటి శంకర్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిందన్నారు. ఈ పథకం ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరిందా లేదా అన్న విషయాన్ని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం మేరకు ఇటీవల ఇంటింటికి వెళ్లి ఆరా తీసినట్టు గుర్తు చేశారు. సత్యవేడు వ్యవసాయ పరపతి సంఘం( సింగల్ విండో) చైర్మన్గా వెంకటరాజుల కండ్రిగ గ్రామానికి చెందిన మోహన్ పదవి ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక బేరిశెట్టి కల్యాణ మండపంలో నియోజకవర్గ టిడిపి కార్యక్రమాల కూరపాటి శంకర్ రెడ్డి సమక్షంలో సింగిల్ విండో చైర్మన్ గా మోహన్ పదవి ప్రమాణం చేశారు. మోహన్ తో పాటు సభ్యుడుగా రేపల్లెవాడ గ్రామానికి చెందిన చక్రపాణి రెడ్డి పదవి ప్రమాణం చేశారు. వీరితో సింగల్ విండో ఇన్చార్జి సీఈఓ, సెంట్రల్ బ్యాంక్ ఫీల్డ్ అధికారి బాలసుబ్రమణ్యం పదవి ప్రమాణాన్ని



చేయించారు. వ్యవసాయ పరపతి సంఘానికి చైర్మన్ గా మోహన్ ఆధ్వర్యంలో సభ్యులు చక్రపాణి రెడ్డి, సుబ్రహ్మణ్యం రాజు ముగ్గురు సభ్యులతో కమిటీని నియమించడంతో పదవి ప్రమాణం చేశారు. మరో సభ్యుడు సుబ్రమణ్యం రాజు అనారోగ్య పరిస్థితుల వల్ల గైరాజరయ్యారు. త్వరలోనే ఆయన కూడా పదవి ప్రమాణం చేస్తారని అధికారులు ప్రకటించారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాల దృశ్యమాలిక



## పేకాట స్థావరాలపై పోలీసులు దాడి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా పెట్టిన పెనుమూరు ఎస్సై వెంకట నరసింహ మండలంలోని చిప్పారపల్లి పంచాయతీ పరిధిలోని పాల్యం యానాది కాలనీ సమీపంలో పేకాట స్థావరంపై దాడి చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై వెంకట నరసింహ తెలిపిన వివరాల అసాంఘిక కార్యక్రమాలపై రహస్య సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడులు చేయగా పేకాట ఆడుతున్న ఏడు మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని వారివద్ద రూ.20.300ల నగదును స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సై వెంకట నరసింహ మాట్లాడుతూ సమాజంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారు ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో శనివారం వేదాంతపురం పంచాయతీ విజయనగర్ కాలనీ ఇంజినీర్స్ లేఅవుట్లోని డాక్టర్ ఆర్సీరెడ్డి డిగ్రీ కళాశాలలో నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఆర్సీరెడ్డి డిగ్రీ కళాశాల చైర్మన్ డాక్టర్ పి.రవిచంద్ర రెడ్డి తెలిపారు. టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ విద్యార్హత కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. రిజిస్ట్రేషన్ కోసం https:// naipunyam.ap.gov.in/user-registrationలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా ఉందని చెప్పారు. జాబ్ మేళాలో 11 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొంటాయని నైపుణ్యాభివృద్ధి అధికారి ఆర్.లోకనాథం తెలిపారు. వివరాలకు 7013509543, 9988853335 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## 28న వరల్డ్ రేబీస్ డే

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 28వ తేదీన వరల్డ్ రేబీస్ డేని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. రేబీస్ వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన పెంచడం ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం. రేబీస్ అనేది కుక్కలు, పిల్లులు, అడవి జంతువులు ద్వారా మనుషులకు వ్యాప్తి చెందే ప్రమాదకరమైన వ్యాధి. ఒకసారి వ్యాధి తలెత్తితే చికిత్స లేకుండా ప్రాణాంతకమవుతుంది. అయితే, రేబీస్‌ను వంద శాతం నివారించవచ్చు,రేబీస్ నివారణకు ముఖ్య సూచనలు,కుక్కలు, పిల్లులు పెంపుడు జంతువులకు తప్పనిసరిగా రేబీస్ వ్యాక్సిన్ వేయించాలి,నిరాశ్రయ కుక్కల నుండి జాగ్రత్త వహించాలి, కుక్క లేదా జంతువు కరిచినప్పుడు తక్షణమే గాయాన్ని సబ్బుతో శుభ్రం చేసి, దగ్గరలోని వైద్యశాల, వెటర్నరీ ఆసుపత్రిని సంప్రదించాలి.ప్రజలలో అవగాహన పెంచడం ద్వారా "రేబీస్ ఫ్రీ సొసైటీ" సాధ్యమవుతుందని జిల్లాలో పెంపుడు కుక్కలు మరియు పిల్లులకు ఉచితంగా రేబీస్ టీకాలు వేయడం జరుగుతుందని,పశువైద్య ఆసుపత్రులు మరియు డిస్పెన్సరీల ద్వారా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పశుపోషకులు ప్రజలు వ్యాక్సినేషన్ శిబిరాల్లో తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రజాసమస్యలు ప్రస్తావించిన ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి శుక్రవారం అసెంబ్లీలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజా సమస్యలపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించి, 50 శాతం రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక పరిశ్రమలలో స్థానికులకు కాకుండా స్థానికేతరులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ స్థానికులు పొట్ట కొడుతున్నారని వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పాటు చేసే పరిశ్రమల లో ఏర్పాటు చేసి ఉత్పత్తిని కొనసాగిస్తున్న పరిశ్రమలలో స్థానికులకు రిజర్వేషన్ అంశాన్ని ప్రభుత్వం పరిగణలోనికి తీసుకొని భూములు ఇచ్చి పరిశ్రమలు ఏర్పాటుకు సహకరించిన స్థానికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి అర్బన్, రూరల్ మండలాలను విభజించి ప్రజలకు ఉపయోగకరంగా రెవెన్యూ వ్యవస్థ ఉండాలన్నారు. శ్రీ కాళహస్తి పట్టణం మున్సిపాలిటీలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి జీతాలు పెంచాలని కోరారు.



## నెలవారి సప్లిమెంటరీ న్యూట్రిషన్ ఫుడ్ కమిటీ సమీక్ష సమావేశం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా స్త్రీశిశుసంక్షేమ శాఖ పరిధిలో జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని సారథ్యం లో నెలవారి సప్లిమెంటరీ న్యూట్రిషన్ ఫుడ్ కమిటీ సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ఆదేశిస్తూ జిల్లాలోని అందరూ సిడిపిఓస్ వారి వారి పరిధిలో ఉన్న శిథిల వ్యవస్థ అంగన్వాడి కేంద్రం అభివృద్ధికి కృషి చేయాలని అలానే వారి పరిధిలోని ఇండస్ట్రీస్ వారితో అంగన్వాడి కేంద్రాలకి డొనేషన్ సేకరించాలని ఆదేశించారు. జిల్లాలో అంగన్వాడి కేంద్రానికి సరఫరా అయ్యి బియ్యము, కందిపప్పు, నూనె, కోడిగుడ్డు, పాలు, బాలామృతం, న్యూట్రిషన్ కిట్టు, పైన సంబంధించి వాటి యొక్క క్వాలిటీ ఏ విధంగా ఉందో సమీక్షించడం జరిగింది. పిల్లలకి ప్రతినెల తీసే బరువులు జాగ్రత్తగా తీయాలన్నారు. అలానే అంగన్వాడి కేంద్రానికి రేషన్ షాప్‌కి ఎక్కువ దూరం ఉన్నట్లయితే దాన్ని రీమాపింగ్ చేసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశానికి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎస్ వసంతా బాయ్ డిస్ట్రిక్ సివిల్ సప్లై అధికారి వారు ఏపీ సివిల్ సప్లై కార్పొరేషన్ వారు డిప్యూటీ డైరెక్టర్ ఏపీడిడిసిఎఫ్ వారు హాజరయ్యారు.



## బాలకృష్ణ నోరు అదుపులో పెట్టుకో : నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి ఫైర్

**శాసనసభలో బాలకృష్ణ వ్యవహారం సంస్కార హీనం**

**మంత్రి పదవి కోసమే జిల్లా టిడిపి నాయకులు జగన్‌పై విమర్శలు**



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని నేదురుమల్లి నివాసంలో వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి శుక్రవారం వాకాడు, కోట, చిట్టమూరు మండలాలకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడేటప్పుడు బాలకృష్ణ నోరు అదుపులో పెట్టుకోవాలని, శాసనసభలో సంస్కారహీనంగా మాట్లాడడం అత్యంత హేయమని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ఇంకా రాష్ట్రంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాల గురించి వారితో చర్చించారు. కూటమి ప్రభుత్వంలో నాయకులు గత నెల నుండి ఒకరి మీద ఒకరు మాట్లాడుకోవడానికి గల కారణాలు ఏమిటని ఆలోచిస్తే మంత్రివర్గంలో మార్పులు చేర్పులు కారణంగా ఈ విధంగా మాట్లాడుతున్నారని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నాన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఒకరికి అమాత్య యోగం పొందనది, ఆ పోస్ట్ కోసం ఇద్దరు పోరాటం చేస్తుండడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎవరు గట్టిగా మాట్లాడతారో, ఎవరు బాగా కనబడుతుంటారో వారికి గుర్తింపు ఇస్తారని నాయకులు ఇలా వ్యవహరించడం పరిపాటిగా మారిందన్నారు.కేంద్ర ప్రభుత్వంలో కూటమి ప్రభుత్వము ద్వారా రెండు మంత్రి పదవులు తెలుగుదేశం పార్టీకి ఉన్నాయని అదే విధంగా ఆంధ్ర రాష్ట్రంలో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉందని దానిని ఫిల్ చేయడానికి ప్రయత్నంలో భాగంగా అసెంబ్లీలో ఒకరి మీద ఒకరు మాట్లాడుకోవడం వాస్తవాలకు విరుద్ధంగా అబద్ధాలు చెబుతూ లేని విషయాలును చెబుతూ అటు జనసేన నుండి మద్దతు వస్తాదని ఉద్దేశంతో చిరంజీవిని అవమానపరిచారని లేని కథను చెప్పారు కామినేని శ్రీనివాసరావు. శ్రీనివాస్ రెడ్డి మంచివారు, ఇది వరకు మంత్రివర్గంలో పనిచేశారు వివాద రహితుడు కానీ ఇప్పుడున్న రాజకీయం చంద్రబాబు నాయుడు స్క్రిప్ట్ ఇస్తే జనసేన గాని బిజెపి గాని వారు చెప్పింది చెప్పాలి. ఆ విధంగా కామినేని శ్రీనివాసరావు చెప్పినటువంటి మాటలు అవాస్తవమని అమెరికాలో ఉన్న చిరంజీవి లెటర్ ద్వారా తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి సాధారణంగా ఆహ్వానించారు. మర్యాదపూర్వకంగా కలిశారని, కోవిడ్ సందర్భంగా ఐదు మందిని రమ్మన్నారు. వచ్చినవెంటనే మాట్లాడినారని దాని ప్రకారం జీవో విడుదలైనది అని దానివల్లన ఫిలింఇండస్ట్రీ బాగుపడిందని జీవో ప్రకారమే ఇప్పుడు కూడా టికెట్ రేట్లు పెంచడం జరుగుతుందని అని ప్రొడ్యూసర్ నటకుమార్ చెప్పారన్నారు. కామినేని శ్రీనివాసరావు మాటలకు బాలకృష్ణ బదులిస్తూ అసెంబ్లీలో లేని మా అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని దుర్భాసలాడుతూ వారి పెట్టిన పేరు ఆ పేరును మా అధినేతను నా నోటితో నేను అనలేనని కానీ ఆ విధంగా సంబోధించడం చాలా తప్పు అని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం ఎప్పుడు ప్రతిఫలించే వ్యక్తి మన జగన్మోహన్ రెడ్డి రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అవుతారని చెప్పారు.

## భవానీ నిర్మాణ కార్మికులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం



**గూడూరు, మేజర్‌న్యూస్:** భవన నిర్మాణ కార్మికులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం, తక్షణమే సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రామకృష్ణ డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ ఉద్యోగుల భవనంలో శనివారం బిసి డబ్ల్యూయు జిల్లా కార్యవర్గ ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలల అయినా అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, అంగన్వాడీ, ఆశా, ఆయాలు, మున్సిపల్ కార్మికులు సమస్యలపై సమీక్ష చేయకుండా, కార్పొరేట్, ప్రైవేట్ యాజమాన్యాలకు ప్రయోజనం చేసే విధానంగా ఉందన్నారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డిపి పోలయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ప్రజలను, శ్రామిక వర్గాన్ని మోసం చేస్తున్నారు. బిసి డబ్ల్యూయు రాష్ట్ర నాయకులు జి హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులసంక్షేమ బోర్డు నిర్వీర్యం చేసే సర్కులర్ 1214 ను రద్దు చేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ యూనియన్ రాష్ట్ర షేక్ మిరావలి, పిఓడబ్ల్యుయు నాయకులు ఆసియా, బి మమత, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు, కె.రమేష్, కె.చంగల్ రావు, బీసీ డబ్ల్యూయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.నవకోటి, ఎం.అనీల్, నాయకులు రత్నం, ఐఎఫ్టియు మండల నాయకులు పంతగిరి రత్నయ్య పాల్గొన్నారు.

## వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై బాలకృష్ణ అనుచిత వ్యాఖ్యలు తగవు:అమరనాథ్ రెడ్డి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై అసెంబ్లీ సాక్షిగా బాలకృష్ణ దుర్భాషలాడటం యావత్ ఆంధ్రప్రదేశ్ కి సిగ్గుచేటని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రచార విభాగం ప్రధాన కార్యదర్శి అమరనాథ్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ పార్టీలపై విద్వేషాలు ఉన్నంత మాత్రాన తన స్థాయి మరిచి బాలకృష్ణ హుందాగా వ్యవహరించకుండా ఇలా చౌకబారు వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. అసెంబ్లీ సమావేశంలో ప్రతి ఒక్కరూ హుందాగా వ్యవహరించాలి కానీ సభలో లేని వ్యక్తి గురించి ఇలా మాట్లాడటం తగదన్నారు. ఇప్పటికైనా బాలకృష్ణ తన తప్పు తెలుసుకొని తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని, క్షమాపణ చెబితే మంచిదన్నారు. అదే విధంగా సమాజం తలదించుకునే విధంగా మాట్లాడిన బాషను కూడా శాసనసభలో స్పీకర్ రికార్డుల నుండి తొలగించాలని, రాజకీయాలలో విమర్శలు అనేవి హుందాగా ఉండాలి కానీ ఇలా అసభ్యకరంగా ఉండకూడదని బాలకృష్ణ పై మండిపడ్డారు.

**గతం మరిచావ బాలకృష్ణ...** బాలకృష్ణ గుర్తు పెట్టుకోవాలని గతంలో తమరి ఇంట్లో కాల్పులు జరిగితే ఎటువంటి కేసులు లేకుండా నిన్ను రక్షించింది ఎవరో తెలుసా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. కాని ఈ విషయాన్ని వైయస్ఆర్ రాజకీయాల్లో ఎక్కడ వాడుకోలేదని, టీడీపీ నాయకులు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. అలాగే 2014 నుంచి 2019 వరకు బసవ తారక హాస్పిటల్ కి సంబంధించిన ఆరోగ్యశ్రీ బిల్లులు నిలిచిపోతే, బసవ తారక హాస్పిటల్ కి రావాల్సిన ఆరోగ్యశ్రీ బిల్లులని ఇచ్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. అలాగే అఖండ మూవీకి కావాల్సిన షోల గురించి మంత్రులకు మీరు అడిగితే బాలకృష్ణకి ఏం కావాలో చేయండి అని చెప్పిన గొప్ప మనసున్న వ్యక్తి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని గుర్తు చేశారు. ఇవన్నీ కూడా బాలకృష్ణ గుర్తు పెట్టుకొని ప్రవర్తిస్తే చాలా మంచిదని, కొంచమైనా సంస్కారం ఉంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వెంటనే క్షమాపణ చెప్పాలని బాలకృష్ణ పై మండిపడ్డారు.

## గుర్రం జాషువా జయంతి విజయవంతం చేయండి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** పద్మవిభూషణ్ డా. గుర్రం జాషువా జయంతి ఉత్సవం కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోలా ఆనంద్ పిలుపునిచ్చారు.



కవి కోకిల, కవి దిగ్గజ, నవయుగ కవిచక్రవర్తి, మధుర శ్రీనాథ, విశ్వ కవిసామ్రాట్, మూఢాచారాలపై తిరగబడ్డ జాషువా గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. తక్కువ కులంలో జన్మించినందున వలన అనేక అవమానాలు ఎదుర్కొని ఆయన కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని మూఢాచారాలపై తిరగబడిన జాషువా ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడు. వడగాల్పు- నా జీవితమైతే, వెన్నెల- నా కవిత్వం అని జాషువా తన గురించి తన రచనలలో ఉద్ఘాటించారు. నాటి సామాజిక అంశాలైన పేదరికం, వర్ణ వివక్ష, తన రచనలకు స్ఫూర్తితో సాంఘిక అంశాలను ఎత్తిచూపుతూ సహనం, మూఢాచారాలను ఎదుర్కొనే ధైర్యం ఆయుధాలుగా, కత్తి కన్నా కలం గొప్పదనే సిద్ధాంతాన్ని నమ్మి తన రచనలు ద్వారా సంఘంలో గొప్ప చైతన్యాన్ని కల్పించి ముఖ్యంగా బడుగుబలహీన వర్గాలు అభ్యున్నతికి, పేదరిక నిర్మూలనకు తన అక్షర ఆయుధంతో పోరాడి, అలసి 1971 జూలై 24 పరమపదించారు. కానీ ఆయన కృషితో సమాజంలో వచ్చిన మార్పు నిజంగా అభినందనీయం. తెలుగు సాహిత్య కవి సామ్రాట్ గా పేరు తెచ్చుకున్న జాషువా జయంతి ఉత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోలా ఆనంద్ తెలిపారు.

## 28న ఉచిత కంటి వైద్య శిబిరం

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** శ్రీ జైన్ సంఘం, చిత్తూరు, ఎస్.వి.అరవింద్ ఐ హాస్పిటల్, తిరుపతి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఈ నెల 28వ తేది ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10 గంల వరకు స్థానిక "శ్రీ జైన్ ప్రార్థన మందిరం" రాములగుడి వీధి నందు "ఉచిత కంటి వైద్య శిబిరం" నిర్వహించబడును అని జైన్ సంఘం ప్రతినిధి సుభాష్ జైన్ తెలిపారు. ఈ శిబిరములో తిరుపతిలోని ఎస్.వి. అరవింద్ ఐ హాస్పిటల్ డాక్టర్లచే కంటి పరీక్షలు నిర్వహించబడునని. ఆపరేషన్కు ఎన్నికైన వారికి ఆపరేషన్ ఖర్చులు, భోజన వసతి, తిరుపతికి రానుపోను చార్జీలు, ఉండడానికి స్థలము అన్ని ఉచితంగా ఏర్పాటు చేస్తామన్నారు. సుభాష్ జైన్ మాట్లాడుతూ ఇకపై ప్రతి నెల ఆఖరి ఆదివారమున స్థానికి శ్రీ జైన్ ప్రార్థనా మందిరము నందు ఉచిత కంటి పరీక్షలు ఆపరేషన్ నిర్వహించదలచామన్నారు. ఈ సదవకాశము పురప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి పరీక్షకు వచ్చు వారు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొనిరావలయును. వివరాలకు సుభాష్ జైన్ - 9440631204, 8555036396 సంప్రదించవలసిందిగా సూచించారు.

## పదవులను బాధ్యతగా నిర్వహిస్తాం - కాపునాడు నాయకులు

**పలమనేరు మేజర్ న్యూస్:** ఏపీ రాష్ట్ర కాపునాడు విభాగానికి చిత్తూరు జిల్లా నుండి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ జనార్దన్, చిత్తూరు జిల్లా కాపునాడు అధ్యక్షులుగా బొట్టు భాస్కర్, జిల్లా విభాగం మీడియా కోఆర్డినేటర్‌గా పసుపులేటి పి.శ్యామ్ కుమార్‌ను, కాపునాడు జాతీయ అధ్యక్షులు గాళ్ళ సుబ్రహ్మణ్యం నాయుడు నియమించినట్లు యువ కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు పూల చైతన్య మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.



బలిజ కుల సంక్షేమం కోసం తాము చేస్తున్న సేవలను గుర్తించి తమకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో బాధ్యతలను అప్పగించినందుకు డాక్టర్ జనార్దన్, బొట్టు భాస్కర్, పసుపులేటి పి.శ్యామ్ కుమారు ధన్యవాదాలు తెలిపారు. తమకు ఈ బాధ్యతలు రావడానికి సహకరించిన కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, రాష్ట్ర యువ కాపునాడు అధ్యక్షులు పూల చైతన్య, రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షులు దేవూరి భాస్కర్, ఉగ్రాణం సోమశేఖర్ నాయుడులకు వారు కృతజ్ఞతలు తెలుపుతూ, కాపునాడు చేపట్టే కార్యక్రమాలకు తమ పూర్తి సహాయ సహకారాలు అందించి, కాపునాడు అభివృద్ధికి,కాపుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.

## మహాలక్ష్మి అలంకారంలో భక్తులను కనువిందుగా చెంగాళ్ళమ్మ

**సూళ్లూరుపేట : మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో కాళంగి నది ఒడ్డున వెలసి ఉన్న శక్తి స్వరూపిణి భక్తుల కొంగు బంగారంగా పూజలు అందుకొంటున్న చెంగాళ్ళమ్మ పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో వైభవంగా జరుగు తున్న శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా జరిగే సారె సాంప్రదాయాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.




ఇందులో భాగంగా పట్టణ ప్రాంతంలోని గాంధీ వీది పట్టణ పురవీధుల్లో మంగళ వాయిద్యాలతో అమ్మవారికి సారెను సమర్పించారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో ఉన్న మహిమలతో కూడి ఉన్న శ్రీ చెం గాళ్ళమ్మ చెట్టు వద్ద ఆలయ సహాయక కమీషనర్ ప్రసన్న లక్ష్మి చేతుల మీదుగా పూజలు నిర్వహించారు. ఈ పూజలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటి ఛైర్మెన్ ఆకుతోట రమేష్ ' మాజీ సర్పంచ్ కర్లపూడి బాలయ్య , పాల్గొని సారె తో పాటు ఆలయం వద్దకు చేరుకుని చెంగాళ్ళమ్మ కు భక్తులు వేష ధారణలో సమర్పించడం జరిగింది. పసుపు, కుంకుమ, గాజులతో పాటు చీరలు రవికలు, పూలు పండ్లు అమ్మణ్ణికి సారిగా సమర్పించి మహాలక్ష్మి అలంకారంలో కొలువు తీరిన అమ్మవారిని దర్శించుకున్నారు.

## గరుడసేవ రోజున భక్తులందరూ సహనంతో స్వామిని దర్శించుకోండి : ఎస్పీ

**తిరుపతి బ్యూరో,మేజర్‌న్యూస్:** తిరుమలలో గరుడ వాహన సేవ ఆదివారం నాడు విశేషంగా జరుగనుంది అందువల్ల లక్షలాది మంది భక్తులు తిరుమలకు తరలి వచ్చే అవకాశం ఉన్నందున, తిరుమల తిరుపతిలో ప్రత్యేక భద్రత, ట్రాఫిక్ ఏర్పాట్లు చేయబడ్డాయి. సామాన్య భక్తులందరు సురక్షితంగా శ్రీవారి గరుడ వాహన దర్శన భాగ్యం కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో పోలీస్ శాఖ వారు టిటిడి వారు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. భక్తులందరూ టి.టి.డి పోలీస్ వారి సూచనలు పాటిస్తూ, శ్రీవారి వాహన దర్శనం చేసుకోవాలని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు.



**గరుడ వాహన సేవ సందర్భంగా భక్తులకు పోలీస్ వారి సూచనలు...** శ్రీవారి గరుడసేవ రోజు అధిక సంఖ్యలో భక్తులు వస్తారు అనే అంచనాతో 4223 మందితో బందోబస్తు కట్టుదిట్టమైన ఏర్పాట్లు. టిటిడి విజిలెన్స్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తగు భద్రతా చర్యలు.భక్తులకు సమాచారం అందించడానికి తిరుమల లో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు. తిరుమల, తిరుపతి, ఘాట్ రోడ్డు మరియు నడక దారుల్లో ప్రత్యేక భద్రతా దళాలతో నిఘా. తిరుమల బ్రహ్మోత్సవాలకు ఈ సారి ప్రత్యేక టెక్నాలజీ కలిగిన కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కెమెరాలను కమాండ్ కంట్రోల్‌కు అనుసందానం చేయడం జరిగింది. తిరుమలను ఆరు జోన్‌లుగా విభజించి ప్రతి జోన్ కి ఒక డి.ఎస్.పి ని పెట్టి సి.సి కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు తాజా పరిస్థితిని అప్డేట్ చేస్తూ ఉంటారు. పోలీస్ శాఖ, టీటీడీ తరఫున అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో సమయానుకూల సమాచారం అందజేయబడుతుంది. సోషల్ మీడియా ద్వారా వచ్చు ఫేక్ సమాచారాన్ని నమ్మకండి, వారి అధికారిక సమాచారాన్ని నమ్మండి. సామాజిక మాధ్యమాలలో అనుచిత పోస్టులు చేసే వారిపై నిరంతర నిఘా కొరకు ఒక ప్రత్యేక బృందం డిఎస్పి స్థాయి అధికారి మోనిటర్ చేస్తూ ఉంటారు. భక్తుల భద్రత దృష్ట్యా గరుడ సేవ రోజు ఘాట్ రోడ్డు లో ద్విచక్ర వాహనాలు నిలిపివేయడం జరిగింది. భక్తులు వీలైనంత వరకు తిరుపతిలో గరుడ సేవ రోజు భక్తులసౌకర్యార్థం వివిధ ప్రదేశాలలో పార్కింగ్ ప్రాంతాలకు వెళ్ళే విధంగా ఏర్పాటు. దొంగతనాల నివారణ కొరకు ఒక అదనపు ఎస్పీ అధ్వర్యంలో 300 మంది పోలీస్ సిబ్బంది మన రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా పిలిపించడం జరిగింది, వీరిని ప్రత్యేక క్రైమ్ టీములుగా పెట్టి, నిఘా ఉంచడమైనది, పాత నేరస్తులను, జైలు నుంచి రిలీజ్ అయిన వారిపై, అనుమానితులపై, ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్వేర్ ద్వారా పాపిలోన్‌డివైసెస్ ద్వారా అవమానితులను తనిఖీ చేసి, నేరాల నివారణకు తగుచర్యలు తీసు కోవడమైనది. మాడా వీధులలో గ్యాలరీలు భక్తులతో నిండిన తర్వాత భక్తులు చాలావరకు బయటనే వేచి ఉండడం జరుగుతుంది, దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక క్యూ లైన్ల ద్వారా సామాన్య భక్తులకు గరుడసేవ దర్శన భాగ్యం కల్పించాలని ఉద్దేశంతో ఈ కింద తెలిపిన ఏర్పాటు చేయడమైనది ఏటిజిహెచ్ నుండి తిరుమలనంబి మార్గం, కృష్ణ తేజ సర్కిల్ నుండి డబ్ల్యూ-1 గేట్, ఔటర్ రింగ్ రోడ్‌లో గల బాట గంగమ్మ దేవాలయం నుండి గేట్ -1ద్వారా, అక్టోపస్ సర్కిల్ నుండి ఈ గేట్ ద్వారా గరుడసేవ నిమిత్తం ప్రత్యేక క్యూలైన్స్ ఏర్పాటు చేశారు. ఈ క్యూ లైన్‌లలో భక్తులను వాహనం చేరుకునే సమయం కంటే రెండు గంటలు ముందుగా లైన్‌లోకి తీసుకొని అక్కడి నుండి మాడవీధుల్లోనికి వచ్చే విధంగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు.

**నిషేధిత వస్తువులు....** పదునైన వస్తువులు, మంటపట్టే పదార్థాలు, పెద్ద సంచులు తీసుకురావడం అనుమతి లేదు. బ్యాగులు చెక్ చేయబడతాయి. అదేవిధంగా ఎలాంటి ఇబ్బంది వచ్చినా సమీపం లోని పోలీస్ సిబ్బంది, వాలంటీర్లను సంప్రదించండి లేదా 112 నంబర్కు కాల్ చేయండి.ప్రకటనలు గమనించండి- మైక్ ప్రకటనలు, పోలీస్ శాఖ సూచనలను పాటించాలని తిరుపతి పోలీస్ శాఖ వారు విజ్ఞప్తి చేసారు.

## మహిళా వర్సిటీలో హ్యాకథాన్ పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025లో భాగంగా శుక్రవారం ధృతి హాల్‌లో అంతర్గత హ్యాకథాన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంప్యూటర్ సైన్స్ విభాగం నుండి ప్రొఫెసర్ ఎం.హుమేరా ఖానం జడ్జి పోటీకి జ్యూరీ సభ్యురాలిగా హాజరయ్యారు. ఈ పోటీలలో 13 బృందాలు పాల్గొని వివిధ రంగాల నుంచి తమ ఆలోచనలను ప్రదర్శించాయి. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ప్రొఫెసర్ జి.రజిత, వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఆర్.నాగరాజు, డాక్టర్ ఎన్.రామ జ్యోతి, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డాక్టర్ వి.సరిత, డాక్టర్ కె.జ్ఞానేశ్వరి, డాక్టర్ డి వి సౌమ్య పాల్గొన్నారు.



## ఏబీవీపీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం నాయుడుపేట పట్టణంలో జూనియర్






కళాశాలలో ఎబివిపి శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి విభాగ్ సంఘటన కార్యదర్శి సాయి సత్యనారాయణ పాల్గొన్నారు. తిరుపతి విభాగ్ సంఘటన కార్యదర్శి సాయి సత్యనారాయణ మాట్లాడుతూ క్షణం క్షణం మా కణం కణం భరతమాతకే సమర్పణమంటూ రొమ్ము విరిచి గర్జన చేస్తూ నిరంతరం భరతమాత రక్షణ కోసం భారత్ మాతాకీ జై వందేమాతరం నినాదాలతో విద్యార్థుల, విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తూ జ్ఞానం శీలం ఏకత ప్రత్యేకతలుగా కలిగి ఎంతోమంది సాధారణ విద్యార్థులను సేవా సంఘర్షణ సంస్కారవంతమైన నాయకత్వ లక్షణాలు కలిగిన నాయకులుగా తీర్చిదిద్దిన ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి జాతీయ పునర్ వైభవం కోసం స్థాపించబడిన విద్యార్థి సంస్థ. సుదీర్ఘ కాలం పాటు విదేశీయుల పాలనలో మగ్గి అనేకమంది జాతీయ విప్లవ వీరుల త్యాగాలతో, బానిస సంకెళ్ల తెంచుకొని భారతావని స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటూ, దేశ విభజన అనే గాయాలతో రక్తమోడుతూ, భారతదేశ సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకుంటుందా లేక మరోసారి పరాయి పాలనలోకి జారుకుంటుందా అనే సందేహాలతో బ్రిటిష్ చదువులతో విదేశీ భావజాలాన్ని పునుగుపుచ్చుకున్న మెకాలే మానసిక పుత్రులైన దేశ రాజకీయ నాయకత్వం అభ్యుదయ భావజాలం పేరుతో అవినీతికి పాల్పడడమే గొప్ప గుణం అనుకునే ఉద్యోగ గణం ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని పరిణతి చెందించగలుగుతారా అని అనుమానాలు రేకెత్తుతున్న సమయంలో వ్యక్తి నిర్మాణం ద్వారా జాతీయ పునర్నిర్మాణం జరగాలనే లక్ష్యంతో దేశ భక్తులైన దేశం కోసం పరితపించే విద్యార్థులను తయారు చేయడం కోసం మన దేశం ప్రపంచానికి అందించిన జ్ఞానాన్ని భూమికగా చేసుకొని ఇది ప్రస్తుత కాలంలో కూడా కొనసాగాలని ఆయన పేర్కొన్నారు. జ్ఞానం శీలం ఏకతలు ప్రత్యేకతలుగా కలిగి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జులై 9న ఢిల్లీ యూనివర్సిటీలో 5గురు విద్యార్థులతో ప్రారంభమైందన్నారు. ఎబివిపి దేశంలోని అన్ని జిల్లాల్లోనూ అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ ప్రవేశించి దేశంలోనే కాదు ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ గా పిలువబడింది ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థి వీపులపై లాఠీలు విరిగిన వేలాదిమంది కార్యకర్తలు జైలు పాలైన వెనకడుగు వేయకుండా ఎబివిపి ఉద్యమం చేయడం జరుగుతుంది అన్నారు.అనంతరం నూతన కమిటీని ప్రకటించారు. నూతన నగర కార్యదర్శిగా జస్వంత్‌ను ఎన్నుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాగ్ కన్వీనర్ తడుకు చందు ఎస్ ఎఫ్ డి కన్వీనర్ హరి నారాయణ నరేంద్ర సాయి సాయి విద్యార్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.